


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 253 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 20 జనవరి 2026 | వెల : 4/-




## ఉగ్రవాదంపై చర్యలు తీసుకోవాలే కానీ, ఆజ్యం పోయకూడదు

- పోలండ్ ఉపప్రధానికి జైశంకర్ చురక
- గత ఏడాది పాకిస్థాన్ వెళ్లి కశ్మీర్‌పై ఉమ్మడి ప్రకటన చేసిన పోలండ్ ఉప ప్రధాని
- ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటుందని జైశంకర్ విమర్శ
- ఉగ్రవాదంపై మెతక వైఖరిని విడనాడాలని పిలుపు

## తెలంగాణలో పురపోరుకు
# సర్వం సిద్ధం



- ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించే యోచనలో ఎలక్షన్ కమిషన్
- 7 నగరపాలక సంస్థలు, 116 పురపాలికల ఎన్నికల షెడ్యూల్ జారీకి సిద్ధం
- రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంతో మున్సిపల్ పోరుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సమాయత్తమైంది
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన దస్త్రం ఇవాళ ఎన్నికల సంఘానికి చేరనుంది

హైదరాబాద్

రాష్ట్రంలో పురపోరుకు సర్వం సిద్ధమైంది. 7 నగర పాలక సంస్థలు, 116 పురపాలికల ఎన్నికల షెడ్యూల్ జారీకి ఈసీ సమాయత్తం అవుతోంది. ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదలకు సిద్ధమైన ఈసీ, ఈ ఎన్నికలను ఒకే విడతలో నిర్వహించే యోచనలో ఉంది. మున్సిపల్ ఎన్నికలకు మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంతో మున్సిపల్ పోరుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సమాయత్తమైంది. ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన దస్త్రం ఇవాళ ఎన్నికల సంఘానికి చేరనుంది. అందుకు అనుగుణంగా ఈసీ సమావేశమై షెడ్యూల్ విడుదల చేస్తుంది. ఇప్పటికే మహబూబ్‌నగర్, కరీంనగర్, మంచిర్యాల, కొత్తగూడెం, రామగుండం, నల్గొండ, నిజామాబాద్ నగరపాలక - మిగతా3లో



# కవిత కొత్త పార్టీ

రంగంలోకి ప్రశాంత్ కిశోర్!

- కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కవిత అడుగులు
- వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు
- తెలంగాణ జాగృతిని రాజకీయ శక్తిగా మారుస్తానని ప్రకటన
- మైనార్టీలు, బీసీలు, యువతకు తన పార్టీలో చేరాలని ఆహ్వానం

హైదరాబాద్

బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక, తన రాజకీయ భవిష్యత్తుపై కల్వకుంట్ల కవిత పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రయత్నాలను ఆమె ముమ్మరం చేశారు. కేవలం ప్రకటనలకే - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- మరణించిన ఆరుగురు మావోయిస్టుల గుర్తింపు
- ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్
- ఈ నెల 17 ఉదయం నుంచి 18 సాయంత్రం వరకు కాల్పులు
- మృతుల్లో నలుగురు మహిళా మావోయిస్టులు



## అధికారాన్ని బీజేపీ కేంద్రీకరిస్తున్నది

- దేశంలో అధికారాన్ని కేంద్రీకృతం చేసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నం.. తమ పార్టీ వికేంద్రీకరణను విశ్వసిస్తుంది
- మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ 73, 74వ రాజ్యాంగ సవరణ తీసుకువచ్చింది
- రాజ్యాంగాన్ని పరిరక్షించడం అంటే గ్రామీణ స్థాయిలో పరిపాలనను వికేంద్రీకరించడం అవుతుంది
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు
# సుప్రీంకోర్టు నోటీసులు

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేసిన ఏలేటి మహేశ్వరరెడ్డి
- మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌పై సమాధానం చెప్పాలని స్పీకర్‌కు నోటీసులు
- వచ్చే నెల 6కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు



హైదరాబాద్

సుప్రీంకోర్టు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు నోటీసులు జారీ చేసింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో స్పీకర్‌పై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయలేదని పిటిషన్ వేశారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌పై సమాధానం చెప్పాలని స్పీకర్‌కు నోటీసులు జారీ చేసింది. మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను కౌశిక్ రెడ్డి, కేటీఆర్ పిటిషన్లతో జత చేసిన సుప్రీంకోర్టు అన్ని పిటిషన్లపై విచారణను వచ్చే నెల 6కు వాయిదా వేసింది. తమ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి(గద్వాల), అరెకపూడి గాంధీ(శేరిలింగంపల్లి), ఎం.సంజయ్(జగిత్యాల), గూడెం మహిపాల్‌రెడ్డి(పటాన్‌చెరు), పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బాన్సువాడ), కాలె యాదయ్య(చేవెళ్ల), తెల్లం వెంకట్రావు(భద్రాచలం), కడియం శ్రీహరి(స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్(ఖైరతాబాద్), ప్రకాశ్‌గౌడ్(రాజేంద్రనగర్)లు కాంగ్రెస్ పార్టీలో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, చింత - మిగతా3లో

## బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక

- ఉదయం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నబీన్
- జేపీ నడ్డా పదవీ కాలం ముగియడంతో అనివార్యమైన ఎన్నిక
- గత ఏడాది డిసెంబర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం



## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్



మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారం భించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు
# తప్పని నిరీక్షణ

- కొత్త కార్డుదారుల ఇళ్లల్లో 'గృహజ్యోతి'లు వెలిగేది ఎప్పుడో!
- పేద, మధ్య తరగతి కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న గృహజ్యోతి పథకం
- సద్వినియోగం చేసుకుంటున్న లబ్ధిదారులు
- పథకం వర్తింపునకు తమకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరుతున్న కొత్త రేషన్ కార్డుదారులు
- ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి పథకాన్ని అర్హులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారు నెలకు 200 యూనిట్ల విద్యుత్తు వినియోగించిన పక్షంలో వారికి జీరో కరెంట్ బిల్ వస్తుంది. 200 యూనిట్ల వినియోగం దాటిన పక్షంలో పూర్తి విద్యుత్ బిల్లును చెల్లించాల్సి ఉంటుంది. రాయితీ ఒక కుటుంబానికి ఒక కనెక్షన్ మీటరుకు వర్తిస్తుంది. సొంత ఇల్లయినా, రెంట్ ఇంట్లో ఉంటున్నప్పటికి ఈ రాయితీని వినియోగించుకోవచ్చు. అయితే కొన్ని జిల్లాల్లో దరఖాస్తు చేసుకున్న కొంత మందికి ఈ పథకం ఇప్పటికీ వర్తించక పోవడంతో లబోదిబోమంటున్నారు. తమకూ - మిగతా3లో

# అధికారాన్ని బీజేపీ కేంద్రీకరిస్తున్నది



కొచ్చి: ఆర్ఎస్ఎస్, బీజేపీపై మళ్లీ విమర్శలు చేశారు రాహుల్ గాంధీ దేశంలో అధికారాన్ని కేంద్రీకృతం చేసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. కేరళలోని కొచ్చిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఇవాళ ప్రసంగించారు. తమ పార్టీ వికేంద్రీకరణను విశ్వసిస్తుందన్నారు. మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ 73, 74వ రాజ్యాంగ సవరణ తీసుకువచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు.

ఆర్ఎస్ఎస్ , బీజేపీ అధికారాన్ని కేంద్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజ్యాంగ సవరణలు చేశాయన్నారు. వికేంద్రీకృత అధికారంపై కాంగ్రెస్ నమ్మకానికి అది ఉదాహరణ అని తెలిపారు. కేరళ కొచ్చిలో మహాపంచాయత్ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ స్థానిక సంస్థల సభ్యులను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కూడా పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించడం అంటే అట్టడుగు స్థాయిలో వికేంద్రీకృత పాలనను రక్షించడమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశంలో ప్రభుత్వం ఏం చేసినా ప్రజలు మౌనంగా ఉండే సంస్కృతి పెరిగిపోతోందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు మౌనంగా ఉంటేనే జాతీయ ఆస్తులను కొందరు పెద్ద వ్యాపారులు నియంత్రించగలరని బీజేపీ కూడా కోరుకుంటోందని రాహుల్ ఆరోపించారు. ప్రజలు మౌనం వీడి ఎన్నికల ద్వారా మాట్లాడాలని సూచించారు.

"73వ, 74వ రాజ్యాంగ సవరణ ఆలోచన కాంగ్రెస్ పార్టీదే అని మీరు గుర్తుంచుకోవాలి. ఒక పౌరుడికి ఒకే ఓటు అనేది రాజ్యాంగానికి పునాది. ప్రతీ ఒక్క పౌరుడికి మన పరిపాలనలో తన గొంతు వినిపించాలనేది రాజ్యాంగం ఆలోచన. బీజేపీ, ఆర్ఎస్ఎస్, కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్న వ్యత్యాసం మీరు కొద్దిగా లోతుగా చూస్తే అర్థమౌతుంది. వారు అధికారాన్ని కేంద్రీకరించడం వైపు నిలబడతారు. కాంగ్రెస్ అధికారాన్ని వికేంద్రీకరించడానికి మద్దతు ఇస్తుందని మీకు తెలుస్తుంది. వారు దేశ ప్రజల నుంచి సమ్మతిని కోరుకుంటారు కానీ దేశ ప్రజల గొంతు వినడానికి ఇష్టపడరు."

అంతకుముందు కేరళ కాంగ్రెస్ ప్రకటించిన ప్రియదర్శిని సాహిత్య అవార్డును ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఎమ్ లీలావతికి ప్రదానం చేశారు రాహుల్. కలమస్సెరిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్, ప్రజలు వారి అభిప్రాయాలు, భావాలను వ్యక్తపరిచి వాటి కోసం పోరాడినప్పుడే గొప్ప దేశాలు నిర్మితమవుతాయన్నారు. కానీ ప్రజలు తాము నమ్మిన విషయాన్ని బయటకు చెప్పే ధైర్యం లేదని చెప్పారు. "దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలను గమనిస్తే అందరూ ఏదో ఒకదాన్ని విశ్వసిస్తున్నారు. కానీ, వారు నమ్మే విషయాన్ని బయటకు చెప్పే ధైర్యం లేదు. గొప్ప దేశాలు మౌనంతో నిర్మాణం కాలేవు. ప్రజలు వారి అభిప్రాయాలు, భావాలను వ్యక్తపరిచి వాటి కోసం పోరాడినప్పుడే గొప్ప దేశాలు, గొప్ప ప్రజలు నిర్మితమవుతాయి. ప్రస్తుత మౌన సంస్కృతిలో నాకు దక్కాల్సింది లభిస్తున్నంత కాలం ఏమి జరిగినా పర్వాలేదనే దురాశ భావన ఇమిడి ఉంది. ప్రజలు అవమానాలు, హత్యలకు గురవడాన్ని చూస్తున్నాను. " అని రాహుల్ గాంధీ అన్నారు.

# హైవేకు 500మీటర్ల పరిధిలో మద్యం షాపులపై సుప్రీం కీలక ఆదేశాలు



జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో మద్యం షాపుల తొలగింపుపై సుప్రీం కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారులపైన ఉన్న వైన్ షాపులను తొలగించడం లేదా తరలించాలంటూ రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైందేనని చెప్పిన సుప్రీం, కానీ తీర్పుపై సమగ్ర అధ్యయనం అవసరమని అభిప్రాయపడింది. రోడ్డు ప్రమాద మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు, నిజానికి చాలా మరణాలు జరిగాయని పేర్కొంది. మద్యం మత్తులో వాహనం నడపడం పెను ప్రమాదానికి దారి తీస్తుందని చెప్పింది. భవిష్యత్తులో మద్యం విధానాన్ని రూపొందించే క్రమంలో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సూచించింది. 2025 నవంబర్ 24న రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రామ్‌స్వరూప్ యాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది.

**ప్రజా భద్రతా సమస్యగా మిగిలిపోయాయన్న సుప్రీం**

ఈ సమస్య చాలా సున్నితమైనదని, పరిష్కారం కోసం కొన్ని విధానపర నిర్ణయాలను అమలు చేయాల్సి ఉంటుందని సుప్రీం కోర్టు పేర్కొంది. మద్యం వినియోగం, హైవేలపై ప్రమాదాలతో ముడిపడి ఉన్న మరణాలు ఒక ప్రధాన ప్రజా భద్రతా సమస్యగా మిగిలిపోయాయని ధర్మాసనం అభిప్రాయపడింది. దీని పరిష్కారానికి సమగ్ర విధానపర నిర్ణయం అవసరమని చెప్పింది.

**రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలపై స్టే**

మరోవైపు హైకోర్టు ఉత్తర్వును అమలు చేయడానికి అనుమతిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పిటిషనర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదించారు. ఏ పక్షానికి ఎటువంటి అవకాశం ఇవ్వకుండానే ఈ ఉత్తర్వును జారీ చేశారని పిటిషనర్ తరపున న్యాయవాది కోర్టుకు చెప్పారు. ఈ క్రమంలోనే రాజస్థాన్ ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అనేక నగరాలు, పట్టణాలు జాతీయ లేదా రాష్ట్ర రహదారులపై మద్యం దుకాణాలు ఉన్నాయన్నారు. 500 మీటర్ల నియమాన్ని పూర్తిగా అమలు చేయడం వల్ల పెద్ద పట్టణ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు తొలగిపోతాయని కోర్టుకు తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో ఎలాంటి మద్యం దుకాణాలు ఉండకూడదని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించిందని గుర్తు చేశారు. అయితే ఈ రహదారులు నగరాలు, పట్టణాల గుండా వెళ్లే చోట ఈ సమస్య తలెత్తిందని తెలిపారు. ఈ క్రమంలోనే మున్సిపల్ పరిధిలో మద్యం దుకాణాలపై అలాంటి నిషేధం ఉండదని ఆ ఉత్తర్వులపై తర్వాత స్పష్టత ఇచ్చారని వివరించారు. ఈ ఉత్తర్వు అమలులో ఆచరణాత్మక ఇబ్బందులను లేవనెత్తిన ఆయన, దానిని నిలిపివేయాలని పిటిషన్‌కు మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలోనే రెండు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది.

**రెండు నెలల్లో తొలగించాలని రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలు**

అంతకుముందు హైవేలను లిక్కర్ ఫ్రెండ్లీ కారిడార్‌లుగా మార్చారంటూ రాజస్థాన్ ప్రభుత్వాన్ని హైకోర్టు విమర్శించింది. రోడ్డు ప్రమాద మరణాలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో ఉన్న 1,102 మద్యం దుకాణాలను తొలగించడం లేదా మరో చోటుకు తరలించాలని ఆదేశించింది. మున్సిపల్, స్థానిక సంస్థలు లేదా చట్టబద్ధమైన అభివృద్ధి సంస్థల పరిధిలోకి వచ్చినా రాకపోయినా, రెండు నెలల్లోగా తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పింది. ఇంకా ప్రయాణికులకు కనిపించే విధంగా రహదారులపై మద్యం అమ్మకాలను ప్రోత్సహించే ఎలాంటి సైన్‌బోర్డులు, హోర్డింగ్‌లు లేదా ప్రకటనలు ఉండకూడదని స్పష్టం చేసింది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్...



ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఉత్తర-పశ్చిమ ప్రాంతంలో భద్రతా బలగాలు మరో కీలక విజయాన్ని సాధించాయి. భోపాలపట్నం-ఫర్సేగఢ్ సరిహద్దుల్లోని అటవీ, కొండ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నేషనల్ పార్క్ ఏరియా కమిటీ ఇంచార్జ్ డీవీసీఎం దిలీప్ బెండ్జా సహా మొత్తం ఆరు మంది మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళా మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టుల కదలికలపై అందిన నమ్మకమైన సమాచారంతో డీఆర్‌జీ బీజాపూర్, డీఆర్‌జీ దంతేవాడ, ఎస్‌టీఎఫ్, కోబ్రా బలగాలు (202, 206, 210 బెటాలియన్లు), సీఆర్‌పీఎఫ్ 214 బెటాలియన్‌కు చెందిన సంయుక్త బృందాలు ఈనెల 17న ప్రత్యేక సర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ ఆపరేషన్‌లో జనవరి 17 ఉదయం నుంచి 18 సాయంత్రం వరకు మధ్య తీవ్ర కాల్పులు చోటుచేసుకున్నాయి. మృతులను దిలీప్ బెంజా (రివార్డు రూ.8 లక్షలు), మాధవి కోసా (రూ.5 లక్షలు), పాలో పోడియం (రూ.5 లక్షలు), లఖీ మద్కం (రూ.5 లక్షలు), జుగ్లో బంజం (రూ.2 లక్షలు), రాధా మెట్ట (రూ.2 లక్షలు)గా గుర్తించారు. వీరిపై మొత్తం రూ.27 లక్షల రివార్డు ఉందని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పత్తిలింగం తెలిపారు. కీలక నేత దిలీప్ బెంజాపై బీజాపూర్ జిల్లాలో 135 క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఘటనాస్థలంలో నుంచి రెండు ఏకే-47లు, ఒక ఇన్సాస్, రెండు 0.303 రైఫిళ్లు, ఒక కార్బైన్‌తో పాటు పేలుడు పదార్థాలు, వైర్‌లెస్ సెట్లు, మావోయిస్టు సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. దిలీప్ బెండ్జాపై 135కు పైగా కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు.

## బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రేపు ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నితిన్ నబీన్ ప్రస్తుతం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఈ ఎన్నిక జరిగింది. నితిన్ నబీన్ (46) బీహార్ రాష్ట్రానికి చెందినవారు. ఆయనను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గత ఏడాది డిసెంబర్‌లో బీజేపీ ప్రకటించింది. ఆయనను పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వెలువడ్డాయి. నబీన్‌కు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపూర్ నుంచి నబిన్ నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## ఉగ్రవాదంపై చర్యలు తీసుకోవాలే కానీ, ఆజ్యం పోయకూడదు



భారత్‌తో స్నేహ సంబంధాలు కోరుకునే దేశాలు ఉగ్రవాదంపై మెతక వైఖరిని విడనాడాలని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి రాడోస్లావ్ సికోర్స్కీతో జరిగిన సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఏడాది పాకిస్థాన్ పర్యటన సందర్భంగా రాడోస్లావ్ జమ్ము కశ్మీర్‌పై స్పందిస్తూ, కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని పాక్ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జైశంకర్ స్పందిస్తూ, ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటుందని, కాబట్టి తమ దేశంతో స్నేహం కోరుకునే వారు ఉగ్రవాదంపై మెతక వైఖరిని ప్రదర్శించవద్దని కోరారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాడోస్లావ్‌కు తెలుసని అన్నారు. సరిహద్దు ఉగ్రవాదానికి ఎవరూ ఆజ్యం పోయకూడదని జైశంకర్ హితవు పలికారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం అన్యాయమని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్-పోలండ్ మధ్య సంబంధాలు స్థిరంగా కొనసాగుతున్నాయని, వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఏరుతుక్రమంపై అవగాహన, శానిటరీ ప్యాడ్ల తయారీ, స్వయం ఉపాధి 'ఫకీర్' యూనివర్సిటీ వినూత్న కార్యక్రమం



ప్రపంచం టెక్నాలజీలో దూసుకెళ్తున్నా కొన్ని విషయాల్లో ఎలాంటి మార్పు ఉండటం లేదు. ముఖ్యంగా మహిళల రుతుక్రమం విషయంలో ఇప్పటికి మూరుమూల ప్రాంతాల్లో ఉండే మహిళలకు సరైన అవగాహన లేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. అయితే ఒడిశాకు చెందిన ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం విద్యార్థులు గిరిజన ప్రాంతాల్లో ఉండే మహిళలు రుతుక్రమంలో ఉన్నప్పుడు శుభ్రంగా ఎలా ఉండాలనే దానిపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకోసం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. 'కాళికా' అనే కార్యక్రమం ద్వారా యూనివర్సిటీ క్యాంపస్‌లోనే శానిటరీ ప్యాడ్‌ల తయారీని ప్రారంభించి, వాటిని ఉచితంగా పంపిణీ చేస్తూ సామాజిక బాధ్యతను చాటుతున్నారు. అంతేకాకుండా ఉపాధిని అందించడానికి విద్యార్థులు కొంతమందికి శిక్షణ కూడా ఇస్తున్నారు. ప్రముఖ కవి ఫకీర్ మోహన్ సేనాపతి జయంతి మకర సంక్రాంతి సందర్భంగా 'కాళికా' ప్రాజెక్టును ప్రారంభించారు. మొదటి దశలో విశ్వవిద్యాలయం దత్తత తీసుకున్న నూపాధి, మర్ధరాజ్‌పూర్ గ్రామాల్లోని మహిళలకు ఈ ప్యాడ్‌లను ఉచితంగా అందిస్తున్నారు. కేవలం పంపిణీ మాత్రమే కాకుండా, విద్యార్థులు, సిబ్బందికి ఈ ప్యాడ్‌ల తయారీలో శిక్షణ ఇస్తూ వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తున్నారు. తొలి విడతలో భాగంగా ఈ రెండు గిరిజన గ్రామాలలోని మహిళల్లో శానిటరీ ప్యాడ్‌ల గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. రాబోయే రోజుల్లో హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. ఎమామి పేపర్ మిల్లు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఒడిశాకు చెందిన 'ప్యాడ్ గర్ల్' పాయల్ పటేల్ నేతృత్వంలోని 'పాయల్ ఇన్‌స్టిట్యూట్' ఈ ప్రాజెక్టుకు అవసరమైన యంత్రాలను, సాంకేతిక శిక్షణను అందించింది. ప్రతి ప్యాడ్‌లో పేపర్, పాలిమర్, రక్షణ అనే మూడు పొరలు ఉంటాయి. ప్యాడ్‌లు తయారు చేసిన తర్వాత వాటిని యూవీ సాంకేతికతతో శానిటైజ్ చేస్తారు. ఈ యూనిట్‌లో ఒకేసారి 100 ప్యాడ్‌లను శానిటైజ్ చేసి చేసే సామర్థ్యం ఉంది. మార్కెట్లో దొరికే బ్రాండెడ్ ఉత్పత్తుల కంటే ఇవి మెరుగైన నాణ్యతతో ఉన్నాయని టెక్నాలజీ ఇన్‌క్యుబేషన్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సునేందు నాయక్ తెలిపారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న విద్యార్థులు భవిష్యత్‌లో తమ సొంతంగా శానిటరీ ప్యాడ్‌లను తయారు చేసే యూనిట్‌ను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. తద్వారా స్వయం ఉపాధి పొందేలా వారికి శిక్షణ ఇస్తున్నారు.


సాధారణంగా మార్కెట్లో శానిటరీ ప్యాడ్ల కంటే ఇవి తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకురానున్నట్లు వైస్ ఛాన్సలర్ డాక్టర్ సంతోష్ కుమార్ త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఒకవైపు మహిళల్లో రుతుక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూనే, మరోవైపు విద్యార్థులు, సిబ్బందికి నైపుణ్య ఆధారిత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రమైన శానిటరీ ఉత్పత్తులు అందుబాటులో లేకపోవడం వల్ల వచ్చే ఇన్ఫెక్షన్లు, ఆరోగ్య సంక్లిష్టతలను 'కాలిక' ద్వారా తగ్గిస్తున్నట్లు చెప్పారు. "మార్కెట్లో శానిటరీ ప్యాడ్ల ప్యాకెట్ ధర సుమారు రూ.70 ఉంటే, మా యూనిట్‌లో తయారయ్యేవి రూ.30కే అందిస్తాం. ప్రస్తుతం అవగాహన కార్యక్రమం కింద ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. ఒక్క ప్యాడ్ తయారీకి అయ్యే ఖర్చు కేవలం రూ.3.70 మాత్రమే. యూనిట్ విజయవంతంగా నడిస్తే,పనిచేసే వారికి ఆర్థిక ప్రోత్సాహకాలు కూడా అందిస్తాం" - వైస్ ఛాన్సలర్ డాక్టర్ సంతోష్ కుమార్ త్రిపాఠి

**భవిష్యత్‌లో కంపెనీగా నమోదు**

ప్రస్తుతం తయారవుతున్న ప్యాడ్లు అన్నీ ఉచిత పంపిణీకే వినియోగిస్తున్నామని, త్వరలో ఈ యూనిట్‌ను ఒక సంస్థగా నమోదు చేస్తామని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కుకుమినా దాస్ తెలిపారు. నిబంధనల ప్రకారం భారీ ఎత్తున ఉత్పత్తి చేసి మార్కెట్ ధరల కంటే తక్కువ ధరకే విక్రయించే యోచన ఉందన్నారు. దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని సామాజిక కార్యక్రమాల కోసం వినియోగించనున్నట్లు చెప్పారు.

# సత్ఫలితాలిస్తోన్న 'సీ-మిత్ర' పది రోజుల్లోనే 1000 మంది బాధితులకు ఫోన్ కాల్స్







**200 ఫిర్యాదు డ్రాఫ్టను సిద్ధం చేసిన వర్చువల్ పోలీసులు,ఇప్పటివరకు 100 ఎఫ్ఐఆర్ల నమోదు, సీమిత్ర పనితీరుపై బాధితుల హర్షం..**

**నాంపల్లి, హైదరాబాద్,జనవరి19(సూర్యరేఖ)**సైబర్ నేర బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు హైదరాబాద్ పోలీసులు చేపట్టిన వినూత్న కార్యక్రమం 'సీ-మిత్ర' సత్ఫలితాలను ఇస్తోంది.దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన ఈ విధానం అమల్లోకి వచ్చిన కేవలం పది రోజుల్లోనే వందల మందికి భరోసానిచ్చింది.ఈ స్వల్ప వ్యవధిలో సీ-మిత్ర బృందం 1000మంది బాధితులకు స్వయంగా ఫోన్ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంది.రోజుకు సగటున 100ఫోన్ కాల్స్ చేస్తున్నారు.బాధితుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో 200 మందికి పక్కాగా ఫిర్యాదు డ్రాఫ్టను సిద్ధం చేసి పంపింది.వారి నుంచి సంతకం చేసిన ప్రతులు అందగానే ఎక్కడా జాప్యం లేకుండా 100 కిపైగా ఎఫ్ఐఆర్ లను నమోదు చేశారు. గంటల తరబడి స్టేషన్లలో పనిలేకుండా నిమిషాల్లోనే వర్చువల్ పోలీసులు స్పందిస్తుండటం ఎఫ్ఐఆర్ కాపీలు నేరుగా మొబైల్కే వస్తుండటంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఇంటి నుంచే ఫిర్యాదు..ఫోన్ కు ఎఫ్ఐఆర్ కాపీ..**

సైబర్ నేర బాధితులు1930 నంబరుకు లేదా జాతీయ పోర్టల్లో ఫిర్యాదు చేస్తే సరిపోతుంది.ఆ వెంటనే 'సీ-మిత్ర' బృందం రంగంలోకి దిగుతుంది. బాధితులకు ఫోన్ చేసి వివరాలు ఆరా తీసి,ఏఐ సాంకేతికతతో లీగల్ అంశాలతో కూడిన పక్కా ఫిర్యాదు డ్రాఫ్టు సిద్ధం చేసి వాట్సాప్ లేదా మెయిల్కు పంపిస్తారు.బాధితులు ఆ ఫిర్యాదును ప్రింట్ తీసుకొని,సంతకం చేసి బషీర్బాగ్ సైబర్ క్రైమ్ స్టేషన్కు కొరియర్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి.ఆ కాపీ అందగానే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి,ఆ వివరాలను బాధితుల మొబైల్కే మెసేజ్ రూపంలో పంపిస్తున్నారు.సీ-మిత్ర సేవలను వేగంగా బాధితులకు అందించేందుకు 24 మందితో కూడిన ప్రత్యేక బృందాన్ని సైబర్ క్రైం విభాగం ఏర్పాటు చేసింది.రెండు షిఫ్ట్ ల్లో ఉదయం 8గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ'వర్చువల్ హెల్ప్డెస్క్' బాధితులకు అందుబాటులో ఉంటుంది.హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ నేర బాధితులకు ఇబ్బందులు కలగకుండా సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమం సీ-మిత్రను జనవరి 9వ తేదిన నగర పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్,ఐపీఎస్ ప్రారంభించారు.

**పోలీసులా కాదు..ఒక సోదరిలా!.**

**దీక్షిత,మహిళా కానిస్టేబుల్..**

సాధారణంగా మోసపోయామన్న బాధలో ఉన్నవారు పోలీస్ స్టేషన్కు రావాలంటేనే భయపడతారు.కానీ,మేమే స్వయంగా ఫోన్ చేసి..భయపడకండి,మీకు న్యాయం చేయడానికి మేమున్నాం' అని చెప్పగానే వారి గొంతులో కనిపించే ధైర్యం వెలకట్టలేనిది.ఒకప్పుడు స్టేషన్ కు రావాలంటే ఆలోచించే సామాన్యుడికి, పోలీసులకు మధ్య 'సీ-మిత్ర'ఒక బలమైన వారధిలా నిలిచింది.నేను ప్రతి రోజు 20 మంది బాధితులకు ఫోన్ చేస్తా. ఒక సోదరిలా వారి సమస్యను విని,ఇంటి నుంచే ఫిర్యాదు తీసుకుంటున్నప్పుడు బాధితులు చూపిస్తున్న కృతజ్ఞత మా బాధ్యతను మరింత పెంచుతోంది.

**-భవిష్యత్తులో 'సీ-మిత్ర' బంద్ అవ్వాలన్నదే మా లక్ష్యం:**

**పృథ్వీక, మహిళా కానిస్టేబుల్**

టెక్నాలజీని,మానవతా దృక్పథాన్ని జోడించి హైదరాబాద్ పోలీస్ సృష్టిస్తున్న ఈ'డిజిటల్ విప్లవం'లో..ప్రజలకు ఇంత వేగంగా సేవలందిస్తున్నందుకు నాకు చాలా గర్వంగా ఉంది.గతంలో సైబర్ మోసం జరిగితే..ఫిర్యాదు ఎలా రాయాలి? ఏ సెక్షన్లు వర్తిస్తాయి.?అని తెలియక బాధితులు సతమతమయ్యేవారు.కానీ 'సీ-మిత్ర'తో ఆ ఇబ్బందులు ఇప్పుడు లేవు. బాధితుల నుంచి మంచి స్పందన వస్తోంది.ఫోన్ చేసి వివరాలు అడగానే సానుకూలంగా స్పందించి..అన్ని వివరాలు తెలియజేస్తున్నారు. భవిష్యత్ లో హైదరాబాద్ లో ఒక్క సైబర్ బాధితుడు కూడా లేకుండా చేసే విధంగా మేమంతా పనిచేస్తున్నాం.

# కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమ పోరాటం

**సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిఐటియు విజయ బావుటా ఎగురవేస్తాం..**


**ఎస్సీఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి**



**మందమర్రి,జనవరి19(సూర్యరేఖ)**కార్మికుల హక్కుల సాధనే తమ ధ్యేయమని, సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమ పోరాటం కొనసాగిస్తామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి స్పష్టం చేశారు.సీఐటీయూ నాయకులతో కలిసి సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణిలో సిఐటియు విజయ బావుటా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో సంస్థకు నష్టం వాటిల్లుతుందని, సింగరేణి సంస్థపై ప్రభుత్వ అజమాయిషి పెరగడం, కార్మిక సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. సింగరేణిలో నూతన బొగ్గు గనులు లేక సంస్థ మనుగడ ప్రమాదకర పరిస్థితిలో ఉందని, తెలంగాణలోని నూతన గనులను సింగరేణికే కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.నూతన బొగ్గు గనుల కోసం సింగరేణి కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం మారు పేర్ల మార్పు,సొంతింటి కళ సాకారం, అలవెన్స్ లపై ఐటి మాఫీ,మెడికల్ బోర్డు పునరుద్ధరణ, కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్,ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను ఇప్పించడం వంటి ప్రధాన సమస్యలను మహాసభల్లో చర్చించి తీర్మానించడం జరిగిందని,తీర్మానాల మేరకు త్వరలో కార్మికులు, అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఉద్యమ బాట చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక చట్టాల మార్పును వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికులు ఐక్యంగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్రానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.స్టీల్ ప్లాంట్ ఉద్యమం ఢిల్లీ రైతు ఉద్యమం తరహాలో లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా బొగ్గు గని కార్మికుల ఉద్యమించి కేంద్రానికి గట్టిగా బుద్ధి చెప్పడం ద్వారానే లేబర్ కోడ్ ల అమలు నిలిపివేయడం జరుగుతుందన్నారు. సింగరేణిలో సిఐటియు అనుబంధ ఎస్సీఈయులో యువ కార్మికుల చేరికలతో బలపేతమవుతుందని తెలిపారు.ఈ సమావేశంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అల్లి రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి,ఉపాధ్యక్షులు ఎల్ సత్యనారాయణ,డి.శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు వి. ఐలయ్య,కాసిపేట1పిట్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, నాయకులు కె.చైతన్యరెడ్డి ఈ.ప్రశాంత్ ఎ.సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర ప్రారంభించిన బండ్ల గణేష్

**హైదరాబాద్ :** నటుడు, ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ మహా సంకల్పయాత్ర ప్రారంభమైంది. తొలుత వెంకటేశ్వర ఆల యంలో పూజలు నిర్వహించిన ఆయన షాద్ నగర్లో ఆయన నివాసం నుంచి తిరుపతి వరకూ పాదయాత్ర ప్రారంభించారు. ఆయన సన్నిహితులు, పలువురు సినీ ప్రముఖులు ఆయన వెంట నడిచారు. ఏపీ సీఎం చంద్రబాబుపై అభిమానంతో ఆయన ఈ పాదయాత్ర చేస్తున్నారు.ఏపీ సీఎం చంద్రబాబుపై అభిమానంతో బండ్ల గణేష్ ఈ సంకల్ప యాత్ర చేపట్టారు. స్కిల్ కేసులో అవినీతి జరిగిందనే ఆరోపణలతో వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబును అరెస్ట్ చేశారు. ఆ టైంలో బండ్ల గణేష్ తీవ్ర ఆవేదన చెందారు. పలు కార్యక్రమాల్లో చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఆయన ఎలాంటి మచ్చ లేకుండా తిరిగి వస్తే కాలినడకన శ్రీవారి సన్నిధికి వస్తానని మొక్కుకున్నారు. ఇప్పుడు అది నెరవేరడంతో మొక్కు చెల్లించుకుంటున్నారు. అంతకు ముందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయనతో పాటు హీరో శివాజీ మాట్లాడారు.తాను చేపట్టే సంకల్పయాత్ర రాజకీయ యాత్ర కాదని... దేవుడి మొక్కు అని తెలిపారు బండ్ల గణేష్. 'భగవంతుడు నేను అనుకున్నది నెరవేర్చినందుకు ఆయన మొక్కు చెల్లించుకుంటున్నా. చంద్రబాబుపై అభిమానంతో వెంకన్న కొండకు నడిచివెళు



తున్నా. ఓ రోజు ఉదయాన్నే లేచి చూస్తే చంద్రబాబు అరెస్ట్ వార్త విని షాకయ్యా. రోజులు గడుస్తున్నా సార్ బయటకు రాలేదు. ఆయనకు పదవి రావాలనో లేదంటే అధికారంలోకి రావాలనో నేను ఆ వెంకటేశున్ని మొక్కుకోలేదు.ప్రాణాలతో ఆయన బయటకు వస్తే నా గడప నుంచీ నీ గడప వరకూ పాదయాత్రగా వచ్చి నీ మొక్కు చెల్లించుకుంటానని వెంకటేశుని ప్రార్థించా. ఆ ఏడుకొండల వాడి ఆశీస్సులతో చంద్రబాబు బయటకు వచ్చారు. జూలు విడిచిన సింహంలా ఆయన బయటకు వచ్చారు. ఈ యాత్రకు రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదు. ప్రతీ అభిమాని అడుగు ఇది. కోట్లాది మంది తెలుగు ప్రజల అడుగు ఇది.' అని తెలిపారు.బండ్ల గణేష్ అంటే ఓ శక్తి అని సీనియర్ హీరో శివాజీ అన్నారు. 'బండ్ల గణేష్ అంటే ఓ బ్రాండ్. పరిశ్రమలో నాకు ఫస్ట్ సహాయం చేసింది గణేష్ అన్న. ఆయన ఇండస్ట్రీలో ఎంతోమందికి సహాయం చేశారు. పార్టీలతో సంబంధం లేకుండా ఆయన అందరివాడు. ప్రజల మనిషి చంద్రబాబు బయటకు రావాలని కోరుకున్నారు. అది నెరవేరడంతో ఇచ్చిన మాట ప్రకారం షాద్ నగర్ నుంచి వెంకన్న సన్నిధి వరకూ పాదయాత్ర చేపట్టారు.' అని అన్నారు

## కవిత కొత్త పార్టీ...

-మొదటిపేజీ తరువాయి

పరిమితం కాకుండా, కార్యాచరణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) ఆమెకు సహాయం అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో తీవ్రమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత రెండు నెలల వ్యవధిలో ప్రశాంత్ కిశోర్ రెండుసార్లు హైదరాబాద్ వచ్చి కవితతో రహస్యంగా సమావేశమయ్యారని సమాచారం. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా కూడా వీరి మధ్య భేటీ జరిగినట్లు తెలుస్తోంది. కొత్త పార్టీని ప్రకటిస్తే రాజకీయ పరిస్థితులు ఎలా ఉంటాయి, పార్టీని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, అనుసరించాల్సిన వ్యూహాలు వంటి కీలక అంశాలపై వీరిద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ సమావేశాలపై కవిత గానీ, తెలంగాణ జాగృతి ప్రతినిధులు గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. మరోవైపు తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకే కొత్త పార్టీ అవసరమని కవిత బలంగా వాదిస్తున్నారు. తన సారథ్యంలోని 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ శక్తిగా మార్చి, 2029 ఎన్నికల్లో ప్రజల పక్షాన పోటీ చేస్తామని ఆమె ఇప్పటికే స్పష్టం చేశారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీ విధివిధానాల రూపకల్పనకు దాదాపు 50 కమిటీలతో అధ్యయనం చేయిస్తున్నారు. అదే సమయంలో మైనార్టీలు, బీసీలు, యువత తనతో కలిసి రావాలని, తన 'తెలంగాణ సెక్యులర్ పార్టీ'కి మద్దతివ్వాలని పిలుపునిస్తున్నారు. గతంలో ఏపీలో వైఎస్ జగన్కు, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్కు, వ్యూహకర్తగా పనిచేశారు. తమిళనాడులో నటుడు విజయ్ పార్టీకి కూడా సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు కవితతో జతకట్టడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు కవిత క్షేత్రస్థాయి సన్నాహాలు, మరోవైపు పీకే వ్యూహాత్మక మార్గదర్శకత్వంతో త్వరలోనే కొత్త పార్టీ ప్రకటన ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ కొత్త రాజకీయ ప్రయోగం తెలంగాణలో ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్కు సుప్రీంకోర్టు నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

ప్రభాకర్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కేపీ వివేకానంద, పాడి కౌశిక్రెడ్డి, పల్లా రాజేశ్వర్రెడ్డి ఫిర్యాదు చేశారు.

**స్పీకర్కు వివరణ ఇచ్చిన ఎమ్మెల్యేలు**

ఈ ఫిర్యాదులపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారించిన సుప్రీంకోర్టు పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్కు ఒకసారి 3 నెలలు, తర్వాత మరో 4 వారాల సమయాన్ని ఇచ్చింది. ఈ నేపథ్యంలో న్యాయనిపుణులు, అడ్వకేట్ జనరల్తో చర్చించిన స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ ఆ 10 మంది శాసన సభ్యులకు నోటీసులు జారీ చేశారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు తమ వివరణలను సభాపతి ప్రసాద్ కుమార్కు సమర్పించారు.

**అభివృద్ధి పనుల్లో భాగంగానే కలిశాం**

తాము బీఆర్ఎస్ పార్టీ మారలేదని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నామని వారు తమ వివరణల్లో పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో భాగంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశామని, ఈ సందర్భంగా సీఎం తమను సత్కరించడమే తప్ప తాము పార్టీ కండువా కప్పుకోలేదని వారు అఫిడవిట్ సైతం దాఖలు చేశారు. మరోవైపు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఆ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ ఆధారాలను సభాపతికి సమర్పించారు.

**మొత్తంగా ఏడుగురు ఎమ్మెల్యేలకు క్లీన్చిట్**

మొదటగా ఐదుగురు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. రెండోసారి మరో ఇద్దరికి క్లీన్చిట్ ఇచ్చిన ఆయన మరో ఎమ్మెల్యేకు సంబంధించి తీర్పు రిజర్వ్లో ఉంచారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్పై విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై ఇంకా విచారణ పూర్తి కాలేదు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు చెందిన అనర్హత పిటిషన్లపై విచారణ కొనసాగాల్సి ఉంది.

**అనర్హత పిటిషన్లు కొట్టేసిన స్పీకర్**

నోటీసులు ఇచ్చిన తర్వాత నెలల సమయం తీసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్కు తన సమాధానాన్ని రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దీంతో నోటీసులు స్వీకరించిన వారిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఒక్కరే సమాధానం ఇవ్వనట్లుగా కనిపిస్తోంది. ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్రెడ్డి, గూడెం మహిపాల్రెడ్డి, టి.ప్రకాశ్గౌడ్, అరెకపూడి గాంధీలపై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేసిన సంగతి తెలిసిందే.ఫిర్యాదులు, రికార్డుల్లో ఉన్న ఆధారాల పరిశీలన, అలాగే సంబంధిత అన్ని పక్షాలకు సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా పూర్తి వాదనలు వినే అవకాశం కల్పించిన అనంతరం స్పీకర్ తన నిర్ణయాన్ని వెలువరించారు. పదో షెడ్యూల్లోని పేరా 6 ప్రకారం ట్రైబ్యునల్ ఛైర్మన్గా వ్యవహరిస్తూ తెలంగాణ శాసనసభ(పార్టీ మార్పు కారణంగా అనర్హత) నియమాలు-1986 ఆధారంగా స్పీకర్ ఈ తీర్పునిచ్చారు.

## తెలంగాణలో పురపోరుకు సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

సంస్థలతో పాటు 116 పురపాలికల్లో ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్స్లు సిద్ధమయ్యాయి. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవగా, వాటిపై గెజిట్లు జారీ అయ్యాయి.రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలకు ఒకే దఫాలో ఎన్నికలు జరపాలని ఈసీ భావిస్తోంది. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత 15 రోజుల్లో పోలింగ్ జరగనుంది. పోలింగ్ పూర్తైన తర్వాత రెండ్రోజులకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగి ఎన్నికలకు ఆటంకం కలిగితే మరుసటి రోజు రీపోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. ఆ తర్వాత రోజు అధికారులు ఓట్ల లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు ప్రకటిస్తారు. ఆ తర్వాత మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్పర్సన్, వైస్ ఛైర్పర్సన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఎన్నికైన కార్పొరేటర్లతో మేయర్, డిప్యూటీ మేయర్, వార్డు కౌన్సిలర్లతో ఛైర్పర్సన్, వైస్ ఛైర్పర్సన్ ఎన్నికలు జరిపి ఫలితాలను ప్రకటిస్తారు.స్వతంత్ర అభ్యర్థిని స్థానికంగా పది మంది ఓటర్లు ప్రతిపాదించాలని తెలిపింది. ఒక అభ్యర్థి 4 కంటే ఎక్కువ నామినేషన్లు వేయకూడదని స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ చేసిన స్థానాల్లో పోటీ చేసే ఆయా వర్గాల వారు డిప్యూటీ తహసీల్దార్ హోదాకు తగ్గని అధికారి సమక్షంలో చేసిన డిక్లరేషన్ను విధిగా జత చేయాలని మార్గదర్శకాల్లో ఈసీ సూచించింది.

## అటు ఎండ ఇటు చలి

**హైదరాబాద్ :** తెలంగాణలో వింత వాతావరణం నెలకొంది. పగటిపూట ఎండలు మండిపోతుంటే.. రాత్రిళ్లు చలి వణికిస్తోంది. ఆదిలాబాద్లో 34.3 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు.. తిర్యాణిలో 7 డిగ్రీలకు పడిపోయాయి. రానున్న మూడు రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ విభిన్న వాతావరణంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణుల సూచన.తెలంగాణ రాష్ట్రంలో వింత వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఒకవైపు పగటిపూట భానుడు తన ప్రతాపాన్ని చూపుతుంటే.. మరోవైపు రాత్రి సమయాల్లో చలి పులి పంజా విసురుతోంది. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఇక్కడ సాధారణం కంటే 4.2 డిగ్రీలు అధికంగా నమోదై.. 34.3 డిగ్రీల సెల్సియస్కు చేరుకుంది. ఖమ్మం, మహబూబ్నగర్, నిజామాబాద్ జిల్లాల్లో కూడా పగటి పూట ఎండ తీవ్రత సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల వరకు పెరగడం విశేషం. జనవరి మూడవ వారంలోనే ఈ స్థాయిలో ఎండలు ఉండటం చూస్తుంటే.. రాబోయే వేసవి కాలం ఎంత తీవ్రంగా ఉండబోతుందోనన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది.పగటిపూట ఎండలు మండిపోతుంటే.. రాత్రి నుంచి ఉదయం వరకు మాత్రం చలి వణికిస్తోంది. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణిలో అత్యల్పంగా 7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే ఆదిలాబాద్లోని భీంపూర్, సంగారెడ్డి జిల్లా కోహీర్, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగానే నమోదయ్యాయి.

# నూతన సర్పంచులకు శిక్షణ కార్యక్రమం





**చెన్నూర్,జనవరి19(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ నూతన సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమాన్న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ప్రసంగిస్తూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పంచాయతీ రాజ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు గ్రామ పాలన,అభివృద్ధి, ప్రజాసేవ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందాన్నారు.గ్రామ స్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే ప్రధాన బాధ్యత సర్పంచ్‌లదే,అందుకే వారు ప్రభుత్వ పథకాలు,ఆర్థిక వ్యవస్థ,పాలనా విధానాలు, నిబంధనలు,రికార్డుల నిర్వహణ వంటి అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండటం అత్యంత అవసరం. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా సర్పంచ్ లు గ్రామ అభివృద్ధిని సమర్థవంతంగా నడిపించ డానికి కావలసిన నైపుణ్యాలు,జ్ఞానం అందించ బడుతుంది.శిక్షణలో చర్చించబోయే ప్రధాన అంశాలు,గ్రామ పంచాయతీ విధులు మరియు అధికారాలు, గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ విధానం,కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు విధానం,ఆర్థిక నిర్వహణ,బడ్జెట్ తయారీ,ఖాతాల నిర్వహణ,గ్రామ పంచాయతీ రికార్డులు,రిజిస్టర్లు,డిజిటల్ సర్వీసులు ప్రజాసేవ లో పారదర్శకత మరియు బాధ్యత, మహిళా సాధికారత,సామాజిక న్యాయం, సమానత్వం, స్వచ్ఛ భారత్,హరిత హారం గ్రామ పరిశుభ్రత కార్యక్రమాలు,ప్రజలతో సంబంధాలు వినతులు, ఫిర్యాదుల పరిష్కారం గ్రామస్థాయిలో నాయకత్వ లక్షణాలు,ఈ శిక్షణా కార్యక్రమం సర్పంచ్‌లకు వారి బాధ్యతలను మరింత స్పష్టంగా అర్థమయ్యే లా చేసి, గ్రామ పాలనలో నూతన దృక్పథంతో ముందుకు సాగేందుకు దోహదపడుతుంది.కావున సంబంధిత మండలాలకు చెందిన సర్పంచ్‌లు అందరూ నిర్ణయించిన తేదీ, సమయం,స్థలంలో తప్పనిసరిగా హాజరుకావలసిందిగా జిల్లా కలెక్టర్ తెలియజేసినారు.ఈ శిక్షణా కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనది కావున, ఎవ్వరూ కూడా గైర్హాజరు కాకుండా పూర్తి సహకారం అందించవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది.జిల్లా పంచాయతీ అధికారి డి.వేంకటేశ్వర రావు మరియు జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.గణపతిలు ప్రసంగిస్తూ శిక్షణా కేంద్రంలో అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయబడతాయి.భోజనం, త్రాగునీరు,కూర్చునే సదుపాయం మొదలైనవి అందుబాటులో ఉంటాయని తెలుపడం జరిగినది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి కె.సతీష్,చెన్నూర్ మండల ఎంపీడీఓ మోహన్,హాజీపూర్ ఎంపీడీఓ సాయి వెంకటరెడ్డి, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపు రావు,జి.అనిల్,పంచాయతీ కార్యదర్శులు,జిల్లా కార్యాలయ సివి.శ్రీనివాస్ పి.వెంకటేష్,కె.మహేష్, పంచాయతీ కార్యదర్శులు నరేందర్,సుమన్, నాగరాజు,డిపియం నరేందర్, జిల్లా కార్యాలయ సిబ్బంది,వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి





## స్థానిక కాంగ్రెస్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్

రాజేంద్రనగర్,జనవరి19(సూర్యరేఖ)మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని స్థానిక కాంగ్రెస్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్ అన్నారు.ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిశీలించి వాటి పరిష్కారంపై దృష్టి పెట్టడం జరుగుతుందని వివరించారు. డివిజన్ పరిధిలోని కాటేదాన్ ఇందిరమ్మ క్యాంటీన్ లో ఉదయం అల్పాహారం కార్యాలయం వద్ద పరిసరాల శు భ్రతను పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికంగా చేపడుతున్న పారిశు ద్ధ్యం,పరిశుభ్రతను పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ఇందిరమ్మ క్యాంటీన్ కు వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.ఈ మేరకు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు.ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలన్నారు.తెలుసుకున్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గట్టయ్య,నాని,రామకృష్ణ,ఎంజాల శేఖర్,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఐఆర్డీలో మూడు రోజుల వర్క్ షాపు





**రాజేంద్రనగర్,జనవరి19(సూర్యరేఖ)**స్థానిక నిధి ఆడిట్ డైరెక్టరేట్లు,రాష్ట్ర ఆడిట్ విభాగాల కోసం మూడు రోజుల జాతీయ వర్క్‌షాప్ సోమవారం హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ లో ప్రారంభమైంది.ఈ వర్క్‌షాప్‌ను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకత్వంలో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆడిట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సహకారంతో సెంటర్ ఫర్ ఇంటర్నల్ ఆడిట్ ఇన్ రూరల్ డెవలప్‌మెంట్ ఎన్ఐఆర్డీపీఆర్ లు నిర్వహిస్తున్నాయి.ఈ వర్క్ షాపు మూడు రోజులపాటు జరగనున్న నేపథ్యంలో ఈ వర్క్‌షాప్ రాష్ట్ర,స్థానిక నిధి ఆడిట్ విభాగాల సామర్థ్యాలను బలోపేతం చేయడం,దేశవ్యాప్తంగా పంచాయతీ రాజ్ సంస్థలు,పట్టణ స్థానిక సంస్థలలో ఆడిట్ వ్యవస్థల ప్రభావం ఏకరూపత ప్రభావాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ఐఆర్డీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ. స్థానిక ప్రభుత్వాలలో జవాబుదారీతనం పారదర్శకత ఆర్థిక క్రమశిక్షణ ను నిర్ధారించడంలో స్థానిక నిధి ఆడిటర్లు,రాష్ట్ర ఆడిట్ విభాగాల కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు.రాష్ట్ర,స్థానిక నిధి ఆడిట్ సంస్థల వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించడం దేశవ్యాప్తంగా స్థానిక పాలనలో ఏకరీతి సాంకేతికత ఆధారిత,ఫలితాల ఆధారిత ఆడిట్ పద్ధతులను ప్రోత్సహించడంలో ఈ వర్క్‌షాప్ ప్రాముఖ్యతను ఐసీఏల్ డైరెక్టర్ జనరల్ హెచ్ కే ధర్మదర్శి వివరించారు.ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ డాక్టర్ యు.హేమంత కుమార్ వివిధ రాష్ట్రాల నుండి ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్స్ అకౌంటెంట్ జనరల్స్ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ,ఐసీఏఎల్ నుంచి సీనియర్ అధికారులు నిపుణులు,రాష్ట్ర ఆడిట్ స్థానిక నిధి ఆడిట్ విభాగాల డైరెక్టర్లు ప్రతినిధులు పాల్గొన్నారు.

## పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలి

**జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేష్ లు**

**దామరగిద్ద,జనవరి19(సూర్యరేఖ):** రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పీడీఎస్ యూ చూపిన చొరవ మరువలేనిదని జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేష్ లు అన్నారు. జనవరి 23,24,25 వ తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని వివరించారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ శ్రీ బాలాజీ ఐటిఐ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర 23 వ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఐదు దశాబ్దాలుగా తెలుగు నాట విద్యార్థి సమరశీలోధ్యమానికి సంకేతంగా నిలిచిందన్నారు. ఎందరి కో చైతన్యపు బాటను విజ్ఞాన కాంతిని,సమస్యలపై పోరాడే జీవితాన్ని అందించిన సంస్థ అని వ్యాఖ్యానించారు.హాస్టల్ సమస్యల నుంచి యూనివర్సిటీల సమస్యల దాకా,హై స్కూల్ అంశాల నుంచి వృత్తి విద్య కళాశాల దాకా ఎన్నో పోరాటాలు చేసి,ఎన్నో విజయాలు సాధించింద న్నారు.అవినీతిని నిలదీసిందని,ప్రభుత్వాలను నిగ్గ దీసి ప్రశ్నించింద న్నారు.విద్యా రంగాన్ని శాస్త్రీయ,విజ్ఞాన వెలుగులు అందించాలని విద్యార్థులు సమాజంతో అనుబంధనంగా జీవించాలనే లక్ష్యంతో పనిచేసిందన్నారు.పిడిఎస్ యు సంస్థ తన 23వ రాష్ట్ర మహాసభలను ఖమ్మంలో 2026 జనవరి 23,24,25 వ తేదీలలో జరుపుకోబోతుంద న్నారు.ఈ సభలో ఒక చరిత్రక నేపథ్యంలో జరుగుతున్నాయన్నారు. విద్యార్థి లోకం,ప్రజాస్వామీకవాదులు ఈ సభలను విజయవంతం చేసే కృషిలో పాల్గొనాలని కోరుతున్నామన్నారు.తరగతి గదే సమాజపు గవక్షం-రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే తీరని,వెలుగు పూజలను,మేధో వికాసాన్ని అందించే ఒక ప్రయోగశాల అలాంటి తరగతి గదిని నేటి పాలకులు విజ్ఞాన బండగారంలో మతోన్మాద విషయాన్ని కులోన్మాదా కుళ్లును,ఇరుకు మనస్తత్వాన్ని కారకు కాసాయి తనాన్ని వినియోగదారి సంస్కృతిని,నూరిపోయడానికి కొత్త కొత్త ప్రణాళికలు రచిస్తున్నారన్నారు. నూతన విద్యా విధానం పేరుతో చరిత్రనే వెనుకకు తిప్పే పాఠ్యాంశాలను చెప్పిస్తున్నారన్నారు.పెట్టుబడి పని ముట్టుగా తయారు చేయడానికి పూనుకుంటున్నారన్నారు.చరిత్రను వక్రీకరిస్తూ, విషాన్ని,ప్రజల మధ్య విభజనను ఒక పతాకం ప్రకారం నూరిపోసే యత్నం చేస్తున్నారన్నారు. అందుకే పీడీఎస్ యూ విద్యార్థి లోకాన్ని ఆ సమత మమతల,విజ్ఞాన వికాస,చైతన్య,వెలుగుల వైపు నడిపించాలని కృషి చేస్తున్నట్లు వివరించా రు.అందులో భాగంగానే తన ఉద్యమాలను కర్తవ్యాలను నెమరు వేసుకుని మరిన్ని సమాజ,విద్యారంగా భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకు నేందుకు ఈ మహాసభలను జరుపుకుంటుందన్నారు.విద్యార్థిలోకం, విద్యారంగా మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు యువరాజ్,జెపాల్,మనోజ్,సాయి కుమార్, వెంకటేష్, మారుతీ గౌడ్,సతోష్ సందీప్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 24 న బాలాపూర్ లోఓ ధర్మ రక్షణ సభ

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా బాలాపూర్ గ్రామంలోని గణేష్ చౌక్ వేదికగా గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన 'ధర్మ రక్షణ సభ' నిర్వహించనున్నట్లు బాలాపూర్ గ్రామస్తులు ప్రకటించారు. ఈ సందర్భంగా సోమవారం బాలాపూర్ లో విలేఖరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ... భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మద్దతుతో జరగనున్న ఈ సభలో రోహింగ్యాల వల్ల ఎదురవుతున్న భద్రతా పరమైన సవాళ్లపై గళమెత్తనునున్నట్టు తెలిపారు. స్థానికంగా నివసిస్తున్న రోహింగ్యాలు అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతు న్నారని, పేలుడు పదార్థాలతో వారికి సంబంధాలు ఉన్నాయనే అనుమానాలపై చర్చించి, హైదరాబాద్లో అక్రమంగా నివాసం ఉంటున్న రోహింగ్యాలపై రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమస్యను పార్లమెంటులో చర్చించాలని అన్ని రాజకీయ పార్టీలను, అలాగే రోహింగ్యాల వల్ల మైనారిటీ వర్గాలకు కలుగుతున్న ఇబ్బందులను గమనించి వారిపై నిఘా ఉంచాలని ఎంఐఎం నేతలను కూడా కోరనున్నామని, రోహింగ్యాల కారణంగా తమ నిత్యజీవితంలో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని, పనులకు ఆటంకం కలుగుతోందని బాలాపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ సన్నాహక సమావేశంలో బాలాపూర్ గ్రామస్తులు, నాయకులు కోలన్ శంకర్ రెడ్డి, చిగురింత నరసింహారెడ్డి, సింగిరెడ్డి పెంటారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, గుండుజి రఘునందన్ చారి, పోరేటి శ్రీనివాస్ రెడ్డి, బాల్లింగని జంగయ్య, నవారు శ్రీనివాస్ రెడ్డి, బోర్ర రవి, మేకల సంజీవ, గిరికటి కృష్ణంరాజు గౌడ్, కొంతం ప్రకాశ్ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, కోటగిరి మురళి, కళ్లెం లక్ష్మారెడ్డి, ఇక శ్రీను, దొడ్డి శ్రీశైలం, మైపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలు హిందూ సంఘాల ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు ఈ సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు..

## ప్రజలకు అందుబాటులో పోలీస్ శాఖ

**జిల్లా ఎస్పీ డి. జానకి,**

**మహబూబ్నగర్ :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి పాల్గొని ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలు, భూ వివాదాలు, కుటుంబ వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ కి నేరుగా విన్నవించారు. ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను పూర్తిగా అవగాహన చేసుకున్నారు. అనంతరం ఆయా పిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్‌ఇన్స్పెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ముఖ్యమైన కేసుల విషయంలో సంబంధిత ఎస్హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా, భయభ్రాంతులు లేకుండా ప్రజలు తమ సమస్యలను వెల్లడించాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం మరింత పెరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## కంటోన్మెంట్ బోర్డు రాష్ట్ర మున్సిపల్ కార్పోరేషన్‌లో విలీనమే లక్ష్యంగా రిలే నిరహార దీక్ష

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**సికింద్రాబాద్ :** కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నో ఏళ్ల నుంచి ఎన్నికలు నిర్వహించకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి నిరోధకులుగా మారిన కేంద్రం లోని బిజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా,కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ రేపటి నుంచి కార్ఖానా లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద చేపట్టనున్న రిలే నిరహార దీక్ష గోడ పత్రిక ( పోస్టర్) ను కాంగ్రెస్ పార్టీ నాయకులతో సోమవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగివచ్చి కంటోన్మెంట్ బోర్డును మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసేంతవరకు ఈ పోరాటం ఆగదని, అవసరమైతే ఢిల్లీ స్థాయిలో కూడా పోరాటం

# ఇందిరా మహిళా శక్తి " మహిళలకు చీరలను పంపిణీ చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్





**ఖమ్మం,జనవరి19(సూర్యరేఖ)**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తదుపరి షాదీ ముబారక్,కళ్యాణలక్ష్మి,చెక్కులు పంపిణీ చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుంది.అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని కల్లూరు మున్సిపల్ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పులి సాంబశివుడు ఎంపీడీవో చంద్రశేఖర్,మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు ఎస్సై జి.హరిత, ఐకెపి,మరియు. డిఆర్డిఎ,అంగన్వాడి,ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాచౌదరి,పసుమర్తి చంద్రరావు,లక్కినేని కృష్ణ ఆళ్లకుంట నరసింహారావు,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## బండ శ్రీతిరుమలస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం..



**నిజాంపేట,జనవరి19(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీబండ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు జాతర ఈనెల 24నుండి 27వ తారీకు వరకు కొనసాగుతాయి.ఈ నేపథ్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవానికి కుటుంబ సభ్యులతో హాజరుకావాలని సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మెదక్ మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, లకు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందించారు.ఈ బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు కొనసాగుతాయని వెంకటేశ్వర స్వామివారి దర్శన భాగ్యం పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి,గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం,ఉప సర్పంచ్ ఆకుల మహేందర్, ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి,డైరెక్టర్ బాజా రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ ఎన్ఎఫ్సి రైల్వే బ్రిడ్జి వెడల్పుకై ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జనవరి19(సూర్యరేఖ)** ఎన్ఎఫ్సి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి)వెడల్పు పెంపు అవసరం కోసం మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని శామీర్ పేటలో వారి నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ఈ వంతెనను సుమారు 45 సంవత్సరాల క్రితం అప్పటి అవసరాలకు అనుగుణంగా నిర్మించారు. ప్రాంతంలో జనాభా వేగంగా పెరగడం,కొత్త కాలనీలు విస్తరించడంతో ప్రస్తుతం ఈ వంతెన ట్రాఫిక్‌ను మోయలేకపోతోంది. ఇది హబ్సిగూడ నుండి ఈసీఐఎల్‌కు,బోడుప్పల్ నుండి ఈసీఐఎల్‌కు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో రోజూ వేలాది మంది ప్రయాణికులు దీనిపై ఆధారపడుతున్నారు. వంతెన వెడల్పు తక్కువగా ఉండడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి, స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల రోజువారీ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతోంది.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు అవసరమని పేర్కొన్నారు.ఈ పనుల కోసం ప్రత్యేక రైల్వే అభివృద్ధి ప్రణాళిక (ఎస్ఆర్డిపి) కింద నిధులు ఇప్పటికే విడుదలైనట్లు నా దృష్టికి వచ్చిందని అందువల్ల, దయచేసి ఈ విషయాన్ని పరిశీలించి ఎన్ఎఫ్సి రైల్వే ఓవర్ బ్రిడ్జి వెడల్పు పెంపుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. దీనివల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులు తగ్గుతాయి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ 2025-2026 లెవెల్ పిల్లలకు ఆటల పోటీలు..



**ఖమ్మం,జనవరి19(సూర్యరేఖ)** సీఎం కప్ 2025-2026 లెవెల్ పిల్లలకు ఆటల పోటీలు బత్తులపల్లి,గోకారం,లక్ష్మీపురం మూడు గ్రామ పంచాయతీలకు జడ్పీపిపి స్కూల్ బత్తులపల్లి గ్రామంలో జరిగాయి.గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగులోతు ఉమారాణి,లక్ష్మీపురం సర్పంచ్ భూక్యా రవీంద్రబాబు,బత్తులపల్లి ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాకాల రమేష్,పిడి తులసి క్రీడలు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బత్తులపల్లి గ్రామ కార్యదర్శి, గ్రామస్థులు,బత్తులపల్లి పాఠశాల ఉపాధ్యాయులు మధు,రాములు,నవీన్ కుమార్,రాజ్యలక్ష్మి,ఆలు, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ చలో ఇందిరా పార్క్..



**నిజాంపేట,జనవరి19(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జె కట్టి గోసి గొంగడేసి ఊరురా తిరిగి తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసిన మాకు అన్యాయం జరిగిందని తెలంగాణ ఉద్యమ కళాకారుడు వోల్లపు స్వామి అన్నారు.మా ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు లేక ఉపాధి లేక నేడు పస్తులుంటున్నాము.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 550 మందికి ఉద్యోగాలు ఇచ్చారు.అందులో అసలైన ఉద్యమ కళాకారులకు కొంతమందికి అన్యాయం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిపెస్టోలో పెట్టినట్టు ఉద్యమ కళాకారులకు ఉద్యోగ అవకాశం ఇవ్వాలని కోరుతూ ఈ నెల20 తేదీన తెలంగాణ ఉద్యమ కళాకారులూ చలో ఇందిరా పార్క్ దగ్గర ధర్నాకు పెద్ద ఎత్తున కళాకారులూ హాజరు కావాలని కోరారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అసలైన ఉద్యమ కళాకారులను గుర్తించి సాశీస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశశీ కల్పించాలని కోరుతూ ధర్నాకు కళాకారులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

## ఐడిబిఐ బ్యాంక్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,జనవరి19(సూర్యరేఖ)** మల్లాపూర్ అంజిగౌడ్ ఫర్నిచర్స్ వద్ద ఐడిబిఐ బ్యాంక్ నూతన సంవత్సర క్యాలెండర్లను గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నెమలి అనిల్ కుమార్ ఆవిష్కరించారు.స్థానిక వ్యాపారులు, ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం బ్యాంకింగ్ సేవలుప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలపరిచేలా సాగింది.ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ భార్గవి,మల్లాపూర్ సీనియర్ నాయకులు అంజిగౌడ్,బెల్లం గట్టయ్య, కోయలకొండ రాజేష్,రాజు ముదిరాజ్,రాకేష్ గౌడ్, నాగరాజ్ గౌడ్,సాయిగౌడ్,మల్లాపూర్ మహిళా సంఘాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న గొర్రెకు వైద్యం అందించి కాపాడిన సత్తుపల్లి పశు సంచార పశు వైద్యశాల వాహనం



**ఖమ్మం,జనవరి19(సూర్యరేఖ)**ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పడమట లోకారంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న గొర్రెకు సత్తుపల్లి పశు సంచార పశు వైద్యశాల వాహనం వైద్యం అందించారు.ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పడమటి లోకారం గ్రామంలో పర్వత వీరభద్రరావు రైతుకి ఉన్న గొర్రెకు డిస్టోషియా( శిశువు కడుపులోనే చనిపోయి ఉబ్బిపోవడం) సమస్య వచ్చి బాధపడుతూ నడవలేని స్థితిలో ఉంది.రెండు రోజుల కిందట గొర్రె బురదలో కూరుకుపోయి కడుపులో శిశువు చనిపోయింది. సమాచారం అందుకున్న సత్తుపల్లి పశుసంచార వాహన సిబ్బంది పేరా విట్ మల్లెల్ల,జగదీష్ కెప్టెన్( డ్రైవర్)మహాకవి,వైద్య సహాయకుడు షేక్.సుభాని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఆపదలో ఉన్న మూగజీవానికి( గొర్రెకు )అక్కడికక్కడే వైద్యం అందించారు.అప్పటికే కడుపులో చనిపోయిన శిశువును సురక్షితంగా బయటికి తీసి గొర్రె ప్రాణం కాపాడినారు.సకాలంలో గొర్రె ప్రాణం కాపాడిన సత్తుపల్లి పశు సంచార (1962)సిబ్బందిని పడమట లోకారం గ్రామస్తులు,రైతు పర్వత వీరభద్రరావు, ఖమ్మం జిల్లా పశుసంచార (1962) వాహనాల మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్,మూడు జిల్లాల పశుసంచార(1962) వాహనాల ప్రోగ్రామ్ మేనేజర్ షేక్. నజీరుద్దీన్, లను అభినందించారు

## నిజాంపేటలో బాంబు స్కాడ్ అధికారుల తనిఖీలు..




**నిజాంపేట,జనవరి19(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం పలు దుకాణాలలో డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ...జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాంబు స్క్వాడ్ విత్ డాగ్ తో సహా తనిఖీలు చేపట్టామని, గ్రామాలలో గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల రవాణాను అరికట్టేందుకు నిఘా పెట్టామని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినట్లయితే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే ఎవరైనా మత్తు పదార్థాల వ్యాపారం చేస్తున్నారని తెలిసినా వెంటనే 100కు లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908కి సమాచారాన్ని అందించాలని ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్,బాంబుస్క్వాడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపూర్ లో పశువైద్యలకు ఉచిత శిబిరం



**కొల్చారం,జనవరి19 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో సోమవారం పశు వైద్య శిభిరం గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు,జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య ఉచిత గర్భకోశ నివారణ శిబిరం ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ. పశువులలో వచ్చే సీజన్ వ్యాధులు రాకుండా వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేలా చూసుకోవాలన్నారు. ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని,కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం వలన మేలు జాతి దుడలు జన్మిస్తాయని అన్నారు.కార్యక్రమంలో రంగంపేట్ పశువైద్య అధికారి డాక్టర్ ప్రియాంక,కార్యక్రమంలో పశువులను పరిశీలించి మందులు ఇవ్వడం జరిగింది.లేగ దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగింది. మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి,గోపాల మిత్రులు మానయ్య శ్రీకాంత్,ప్రవీణ్,విజయ్ కుమార్, సిబ్బంది నరేష్,ఉపసర్పంచ్ రవీందర్ పంచాయతీ వార్డు మెంబర్లు,గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ ను కలిసిన గడ్డం రవికుమార్



**హైదరాబాద్,జనవరి19(సూర్యరేఖ)** డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాసులు కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు, నటులు గడ్డం రవికుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రవికుమార్ పలు సినిమాల గురించి ఆయనతో మాట్లాడారు.ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రాలను గుర్తుచేసే అభినందనలు తెలిపారు. త్వరలో రాబోయే చిత్రాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైవిరెడ్డి పాల్గొన్నారు.

# ముగిసిన ఎంపీఆర్ క్రికెట్ టోర్నమెంట్







**విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జనవరి19(సూర్యరేఖ)**ఎంపీఆర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ ను రామంతాపూర్ చిన్న చెరువు ఏరియాలో నిర్వహించారు.విజేతలకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి బహుమతులను అందజేశారు.ఈ టోర్నమెంట్ లో విన్నర్స్ గా అసిఫ్ టీమ్,రన్నర్స్ నయీం టీమ్ విజయం సాధించాయి. విజేతలకు నగదు బహుమతులుగా రూ.21,000, రూ.11,000 చొప్పున పరమేశ్వర్ రెడ్డి అందచేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి టోర్నమెంట్ ను నిర్వహించిన నిర్వాహకులు రఫీక్ ని అభినందించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...క్రీడాకారులు మైదానంలోకి దిగిన తరువాత ప్రపంచాన్ని మరిచిపోయి ఆడితే ఆ ప్రపంచమే మన వైపు చూస్తుంది.తల్లితండ్రులు క్రీడలను ప్రోత్సహించాలి ఆటలకి కులమత భేదాలేవన్నారు.ఎవరైతే పట్టుదలతో సాధన చేస్తారో వారికే విజయం లభిస్తుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన యువత మత్తు వదలాలి మైదానాల బాట పట్టాలన్న సంకల్పంతో క్రీడా రంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించారు.యువత ఆవేశంలో చిన్న చిన్న తప్పులకే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. అలాంటి వారికి క్రీడలు ఓటమి, విజయాన్ని ఏ విధంగా తీసుకోవాలో నేర్పుతాయి.గత ప్రభుత్వంలో తెలంగాణలో క్రీడాలకు అంత ప్రాధాన్యత లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

**-త్వరలోనే తెలంగాణ క్రీడా హబ్గా మారబోతుంది..**

క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం క్రీడా పాలసీ రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ లో మైదానాలను ప్రత్యేక నిధులతో 9 కోట్లతో రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారు.కార్యక్రమంలో మొహ్మద్ తోఫిక్.జలీల్ పాషా,ఆకారపు అరుణ్,కంది శ్రవణ్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,అంగాల సందీప్,పూస సత్తయ్య గంగపుత్ర భాస్కర్,మొగిలి లింగం లఘుసాని శ్రీనివాస్ గౌడ్,బాలయ్య బాబు సామ్యూల్,ముత్తాల జంగయ్య,సీమకల్లా జంగయ్య సంధ్యారాణి, గాయత్రీ,అంబికా,మొహమ్మద్ నయీమ్ బుల్లెట్ అశోక్,వజీర్ బాబా మహేష్ సూర్య,ఐకాన్ మధు, స్వామి,జాంగిర్,తోట శంకర్,గుప్తా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ శాంతిసాయి జన్ శేఖర్



**ఉప్పల్,జనవరి19(సూర్యరేఖ)** నాచారం డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇప్పటివరకు మంజూరైన పనుల విషయమై సోమవారం అధికారులతో కలిసి కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ వార్డు కార్యాలయంలో సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాచారం డివిజన్ కి కొత్తగా వచ్చిన డిఈ.ఉమామహేశ్వరి,ఏఈ.సూరజ్ లను కార్పోరేటర్ ను శాలువాతో సత్కారం చేయడం జరిగింది. సుమారు మూడున్నర కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కార్పొరేటర్ కలిసి పనులు శంకుస్థాపన చేయడం జరిగింది.కానీ పనులు మాత్రం ఇప్పటివరకు ప్రారంభం కాలేదని,తక్షణమే పనులు ప్రారంభం చేయాలని అధికారులకు సూచించడం జరిగింది.అలాగే మరో నాలుగున్నర కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని తెలియజేశారు.ఇవి కాకుండా ఇంకా కొన్ని అభివృద్ధి పనుల కొరకు ప్రతిపాదనలు తయారు చేయవలసిందిగా సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్,సుగుణాకర్ రావు,రోహిత్,వాసు, శివ,తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టుకాలనీ హెచ్ఎంటి చెరువులో గుర్రపు డెక్కని తొలగించండి

**దోమల బెడద నుండి ప్రజలకు విముక్తి కలిగించండి..**

**కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**




**ఉప్పల్,జనవరి19 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సోమవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ రాధిక గుప్తాని కలిసి హైకోర్టుకాలనీ హెచ్ఎంటి చెరువులో గుర్రపు డెక్కతో నిండిపోయిందని,దానివల్ల విపరీతమైన దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే గుర్రపు డెక్కన తొలగించే చర్యలు చేపట్టాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీతాప్రవీణ్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాతో మాట్లాడుతూ. గతంలో ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి గుర్రపు డెక్కను తొలగించుటకు అన్నీ చర్యలు చేపట్టే వారని,కానీ సెప్టెంబర్ మాసం నుండి ఎంటమాలజీ డిపార్ట్మెంట్ కనుమరుగ అయిందని,చెరువుల వైపు ఎంటమాలజీ డిపార్ట్మెంట్ కనీసం రావట్లేదని,గతంలో యాంటీ లార్వా ప్రోగ్రాంను ఏర్పాటు చేసేవారని,గుర్రపు డెక్కని ప్రతి మూడు నెలలకు ఒకసారి తొలగించేవారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఇవన్నీ గత ఆరు నెలల నుండి జరగడంలేదని విపరీతమైన దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పాలవుతున్నారని సాయంత్రం 5దాటితే ప్రజలు వీధుల్లో నిలబడే పరిస్థితి లేదని,వెంటనే గుర్రపు డెక్క తొలగించుటకు అన్నీ చర్యలు చేపట్టి ప్రజలకు దోమల నుండి ఉపశమనం కల్పించాలని కోరారు.జోనల్ కమిషనర్ మాట్లాడుతూ. వీలైనంత త్వరలో గుర్రపు డెక్కన్ తొలగించి అన్ని చర్యలు చేపడతానని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండలరెడ్డి,కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్,బాలకృష్ణగౌడ్,ఎండి షఫీ, ఎండి హనీఫ్,శ్యాం,బాలు,సకినాల చందు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి..

**గురుకుల పాఠశాల,కళాశాల కల్లూరు ప్రిన్సిపల్ పి.కనకదుర్గ**



**కామారెడ్డి,జనవరి19(సూర్యరేఖ)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2026--27 ప్రవేశాలకు అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ జనరల్ విద్యార్థులు ఈ నెల 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని గురుకుల పాఠశాల,కళాశాల కల్లూరు ప్రిన్సిపల్ పి.కనకదుర్గ ఒక ప్రకటనలో తెలిపారు.5వ తరగతి ప్రవేశ పరీక్షతో పాటు 6,7, 8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉదయం11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.5వ తరగతికి ప్రతి పాఠశాలలో 80 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకునేందుకు కులం,ఆదాయం ఆధార్, బర్త్ సర్టిఫికెట్,పాస్ పోర్ట్ సైజ్ ఫొటో వివరాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు.విద్యార్థులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కల్లూరు ప్రిన్సిపల్ పి.కనకదుర్గ కోరారు.విద్యార్థులు కుల ఆధార్,జన్మదిన ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు పాస్ ఫోటోలతో ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.దరఖాస్తును ఆన్ లైన్ లో సమర్పించాలని సూచించారు.

# శివార్లలోనూ సమాంతర అభివృద్ధి





**పీర్జాదిగూడ పాత కార్పొరేషన్ పరిధిలోని కాలనీలలో పర్యటించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జనవరి19(సూర్యరేఖ)** జీహెచ్ఎంసీకి సమాంతరంగా శివార్లలోని కాలనీలను అభివృద్ధి చేయనున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఈ లక్ష్యంతోనే నగర శివార్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసినట్టుగా గుర్తు చేశారు.పీర్జాదిగూడ పాత కార్పొరేషన్ పరిధిలోని శ్రీశ్రీనగర్,మరికొన్ని కాలనీలు ఉప్పల్ డివిజన్ పరిధిలోకి వచ్చిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో శ్రీశ్రీనగర్ కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని,ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీకి ఆహ్వానించారు.శ్రీశ్రీనగర్ కాలనీవాసుల ఆహ్వానం మేరకు సోమవారం పరమేశ్వర్ రెడ్డి,రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీలో పర్యటించారు.ఉప్పల్ తరహాలో ఇదే డివిజన్ లో విలీనం చేసిన కాలనీలను సైతం అభివృద్ధి చేరనున్నట్లుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రోడ్లు,డ్రైనేజీలు, మంచినీరు,ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో డి.ఈ.వెన్నెలగౌడ్ ఏ.ఈ.రాజ్ కుమార్,అధ్యక్షులు మంజోమ్ తాడెం సల్లా ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి సత్తిరెడ్డి లోకేష్, రంగారెడ్డి,నగేష్,సత్తిరెడ్డి. నాగేష్,గల్లయ్య ఓబుల్ రెడ్డి,గజ్జల వెంకటరెడ్డి, రాంరెడ్డి ప్రతాప్ రెడ్డి మాధవరాయి బసిరెడ్డ ప్రధాన కార్యదర్శి అరురు కిషోర్ కుమార్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమాముద్దీన్ కోశాధికారి శ్రీనివాస్ అప్పుణ కార్యనిర్వాహక సభ్యులు డా.వి.ఏ.జ్యోతి పి.ఎన్.వి.ఆర్.కె.మూర్తి, కె.శ్రీనివాస్,ఎం.భరత్ కుమార్,జి.శ్యామ్ సుందర్ సలహాదారులు జి.వి.పుల్లారావు స్థానికులు ఆర్.రమేష్ పీ.స్వామి మల్లికార్జునరావు మాల్ రెడ్డి లక్ష్మీనారాయణ కృష్ణన్న,వెంకట్ సుబ్బారావు సంపత్ పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య..



**మందమర్రి,జనవరి19(సూర్యరేఖ)**మందమర్రి పట్టణంలోని మార్కెట్ ఏరియా మొదటి జోన్కు చెందిన సబ్బని విజయలక్ష్మి(53) అనారోగ్యంతో మనస్థాపానికి గురై సోమవారం ఉదయం తన నివాసంలోని బాత్రూమ్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. మృతి చెందిన విజయలక్ష్మి గత పది ఏళ్లుగా పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయురాలిగా పనిచేశారు.ఆమె భర్త సబ్బని శేఖర్ మాజీ సింగరేణి ఉద్యోగి.వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.ఏడు నెలల క్రితం విజయలక్ష్మికి హైదరాబాద్లో పక్షవాతానికి సంబంధించిన బ్రెయిన్ ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్ అనంతరం తలెత్తిన ఆరోగ్య సమస్యల కారణంగా ఆమె మానసిక ఒత్తిడికి గురయ్యారు. అనారోగ్య రీత్యా ఆమె తన ఉపాధ్యాయ వృత్తికి సైతం స్వస్తి పలికారు.ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె,సోమవారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో బాత్రూమ్లోకి వెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్య చేసు కుంది.భర్త సబ్బని శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మందమర్రి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.ఎస్సై రాజశేఖర్ ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.కేసు దర్యాప్తులో ఉందని ఎస్సై తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన

నిజాంపేట ఎస్ఐరాజేష్

**నిజాంపేట,జనవరి19(సూర్యరేఖ)** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలని నిజాంపేట ఎస్సై రాజేష్ పేర్కొన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో సోమవారం తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎరైవ్ అలివేలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ...రోడ్డు భద్రత గ్రామస్థాయిలో ట్రాఫిక్ నియమాలు,హెల్మెట్ తప్పనిసరి వాడకం,సీట్ బెల్ట్ ప్రాముఖ్యత,వేగ నియంత్రణ,మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అదే ప్రాంతానికి చెందిన రోడ్డు ప్రమాద బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు తమ అనుభవాలను పంచుకొని ప్రమాదాల తీవ్రతను ప్రజలకు వివరించారు. సురక్షిత డ్రైవింగ్ అలవాట్లను పాటించడం ద్వారా



రోడ్డు ప్రమాదాలు ఎలా తగ్గించవచ్చో తెలియజేయడంతో పాటు,అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు బేసిక్ పద్ధతులపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలందరినీ రోడ్డు భద్రత బాధ్యతల్లో భాగస్వాములను చేసి,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల షేరి సప్న రమేష్,హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ ఏగొండ,కానిస్టేబుల్ నవీన్,ఫీల్డ్ అసిస్టెంట్ ప్రేమ ఆటో డ్రైవర్ లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 582 సంఘాలకు రూ.1.91 కోట్ల చెక్కులు పంపిణీ

ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**కామారెడ్డి,జనవరి19(సూర్యరేఖ)**కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియం సోమవారం జనసందడిగా మారింది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)ఆధ్వర్యంలో జరిగిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మహిళా లోకంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, 582 స్వయం సహాయక సంఘాలకు కలిపి రూ. 1,91,83,496 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. మహిళల ఆర్థిక ఎదుగుదలే ప్రభుత్వ లక్ష్యం ప్రతికుటుంబానికి వెన్నెముక మహిళ ఒక ఇంటి అభివృద్ధి ఆ ఇంటి ఆడపడుచు ఆర్థిక స్థితిగతులపైనే ఆధారపడి ఉంటుంది. మీరు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే మా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను



అందిస్తోంది.

**ఈ నిధులు మీ వ్యాపారాలకు,మీ పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడి కావాలి..**

గతంలో వడ్డీలు కట్టలేక మహిళా సంఘాలు పడ్డ ఇబ్బందులు నాకు తెలుసు,కానీ ఇప్పుడు ఆ భయం వద్దు..పైసా వడ్డీ లేకుండా ప్రభుత్వం మీకు అండగా నిలుస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలని సూచించారు. కామారెడ్డిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతాం..ముఖ్యంగా మహిళా సాధికారత విషయంలో ఎలాంటి రాజీ పడబోం..మెప్మా ద్వారా ఇలాంటి ఎన్నో పథకాలను నేరుగా మీ దరికి చేరుస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గారూ మాట్లాడుతూ...ప్రభుత్వం అందిస్తున్న ఈ రుణాలను మహిళలు సరైన మార్గంలో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లించడం ద్వారా మరిన్ని నిధులు పొందే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా యంత్రాంగం మహిళా సంఘాల బలోపేతానికి ఎల్లప్పుడూ సహకరిస్తుంది "అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు,మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ లో సమస్యలు పరిష్కరించండి..

స్పోర్ట్స్ కాంప్లెక్స్,కమ్యూనిటీహాల్‌ను నిర్మించండి.

హెచ్ఎండీఏ కమిషనర్‌ను కోరిన పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్,జనవరి19 (సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్‌లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని హెచ్ఎండీఏ కమిషనర్‌ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. సోమవారం పరమేశ్వర్‌రెడ్డి హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కలిసి భగాయత్‌లోని సమస్యలపై వినతిపత్రం అందచేశారు. భగాయత్‌లోని హెచ్ఎండీఏ లేఅవుట్ ఫేస్1,2లలో రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. డ్రైనేజీ వ్యవస్థ కూడా కొన్ని ప్రాంతాలలో అవుట్ లెట్ లేకపోవడంతో ఇబ్బందిగా మారింది. ఇతర మౌళిక వసతులు కూడా కల్పించలేదు. ఇదే కాకుండా లేఅవుట్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్,కమ్యూనిటీహాల్‌ను సైతం నేటికి నిర్మించలేదు. ఇటీవల వాటర్ వర్క్స్ విభాగం చేపట్టిన పైపులైన్ల



నిర్మాణ పనులతో ఉన్న రోడ్లన్నీ కూడా బాగా దెబ్బతిన్నాయి. కాబట్టి వెంటనే ఈ పనులన్నీ చేయించాలని కమిషనర్‌ను పరమేశ్వర్‌రెడ్డి కోరడంతో సానుకూలంగా స్పందించారు.

# శాలివాహన కుమ్మర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల్,జనవరి19(సూర్యరేఖ)** శాలివాహన కుమ్మర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ అధ్యక్షుడు నరసింహ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు,వెంకటరెడ్డి డివిజన్ యువ నాయకుడు ఆకారాపు అరుణ్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ...శాలివాహనుల గొప్పతనాన్ని మరియు మట్టి పాత్రల ప్రాముఖ్యతను వివరించారు. కుమ్మరి సంఘం అభివృద్ధి వారి సామాజిక అవసరాల కోసం ఒక ప్రత్యేక భవనం ఎంతో అవసరముందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ మందముల్ల పరమేశ్వర్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ప్రభుత్వం తరపున కుమ్మరి సంఘం భవనం కోసం తగిన స్థలాన్ని కేటాయించే దిశగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీమంత్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ధరం కుమార్, కోశాధికారి రమేష్, కుమ్మరి సంఘం నాయకులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేసిన కాంగ్రెస్ నాయకులు.



**సదాశివానగర్,జనవరి19(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ ఆదేశాల మేరకు రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...ప్రభుత్వం గృహ అవసరాలతో బాధపడుతున్న పేద ప్రజలను గుర్తించి, వారి కలల గృహ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు తమ స్వంత గృహ కలను నిజం చేసుకునే అవకాశం కలుగుతోందన్నారు. 18మంది లబ్ధిదారులు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు సుద్దాల బాల్రాజ్,గీరెడ్డి కృష్ణారెడ్డ,గ్రామ ఉపసర్పంచ్ గంగ్ర అంజయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుద్దాల బాలరాజు,రామారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ మెంబర్లు రాజమణి,ధర రాకేష్,సుతారి సురేష్,బండి రూప పోచయ్య,గంగ్ర శిరీష నర్సింహులు, సాకలి సత్యవ్వ సాయిలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతుల భాస్కర్ రెడ్డి, సాకలి సాయిలు,గ్రామస్తులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ ఇన్స్పెక్టర్ రాజును సన్మనించిన కోడూరు శ్రీధర్ సాగర్..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి19(సూర్యరేఖ)**సౌత్ వెస్ట్ జోన్ కులసుంపురా పోలీస్ డివిజన్ గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి,విధి నిర్వహణలో బదిలీపై వెళుతున్న గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజును బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజక వర్గ సీనియర్ నాయకులు,తెలంగాణ ఉద్యమ నాయకులు కోడూరు శ్రీధర్ సాగర్ మర్యాద పూర్వకంగా కలసి పుల మాలవేసి,శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆయన అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండు నెలలుగా బోర్ రిపేర్ పట్టించుకోని అధికారులు..

బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధిపోతగాని గోపాల్ గౌడ్



**ఉప్పల్,జనవరి19 (సూర్యరేఖ)** నాచారం బస్తీ దావఖాన సమీపంలోని బోర్ మోటర్ గత 2నెలలుగా చెడిపోవడం వల్ల నీళ్లు లేక హాస్పిటల్ కు వచ్చే ప్రజలు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయంపై అధికారులు ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆరోపించారు. ఈ విషయం బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ దృష్టికి రావటంతో అక్కడకి వెళ్లి పరిస్థితులను పరిశీలించి అక్కడవున్న స్థానికులతో కలిసి ఉన్నత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడటం జరిగింది. అధికారులు ఈ విషయం పై నిర్లక్ష్యం తగదని అధికారులు సకాలంలో స్పందించకపోతే తానే సొంత ఖర్చుతో రిపేరింగ్ చేయిస్తానని అధికారులతో చెప్పారు. కార్యక్రమంలో స్థానికులు లక్ష్మణ్ మల్లేష్ యాదవ్,బాలరాజ్, రమేష్, శ్రీనివాస్, రాఘవేంద్ర,యోగి,రవి చిన్నా మరియు బీజేపీ నాయకులు చెంద్రమౌళి,క్రాంతికుమార్,మంజులవాని, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలు ప్రారంభం






**నిజాంపేట,జనవరి19(సూర్యరేఖ)** గ్రామీణ ప్రాంతాలలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చల్మెడ గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం అన్నారు.ఈ మేరకు చల్మెడ హైస్కూల్ లో సోమవారం సీఎం కప్ క్రీడల ప్రారంభోత్సవానికి ఎంపీడీవో రాజిరెడ్డి,ఎంఈఓయాదగిరి,ముఖ్య అతిధులు హాజరై క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీఎం కప్ 2025 సంబంధించి క్లస్టర్ లెవెల్ క్రీడ పోటీలను చల్మెడ,నందిగామ నందగోకుల్,సంబంధించి కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయని ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలు మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ ఆకుల మహేందర్,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఉపాధ్యాయులు రామ్మోహన్ రాజయ్య కార్యదర్శులు భాగ్యలక్ష్మి, యాదవ లక్ష్మి,పీటీలు ప్రవీణ్,లింగం,శ్రీనివాస్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రణాళికలు

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**
**ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి**
**రూ.74.163 కోట్ల ఖర్చు చేశాం..**
**పేదల సంక్షేమానికి రూ.47.710 కోట్లు ఖర్చు..**

**ఖమ్మం,జనవరి19(సూర్యరేఖ)** ఖమ్మం జిల్లాలో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సి.ఎం.మల్లు భట్టి విక్రమార్క సోమవారం చింతకాని మండలం వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,సిపి సునీల్ దత్,లతో కలిసి శంకుస్థాపన చేశారు.2,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టిన కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు,వందనం గ్రామంలో ఎస్సి కాలనీలో కోటి 85 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల పనులకు,ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వందనం పుట్టకోట జెడ్పీ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం.మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... కొదుమూరు-వందనం లిఫ్ట్ పనులు గతంలో పూర్తి చేసి 2,500 ఎకరాలకు 2013 ప్రాంతంలో సాగు నీరు అందించామని అన్నారు.చింతకాని మండలం చుట్టు నాగార్జున సాగర్ నీళ్ళు ఉన్నప్పటికి కొదుమూరు, వందనం రైతులు సాగు నీరు అందక ఇబ్బందులు పడ్డారని వీరి ఆవేదన పరిశీలించి 2009లో ఇచ్చిన మాట ప్రకారం అప్పట్లో మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామని అన్నారు.కొదుమూరు వందనం లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం లిఫ్ట్ రెండవ ఫేజ్ కు శ్రీకారం చుట్టామని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట గత పాలకులు పేద ప్రజలను మోసం చేశారని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం తాపత్రయం పడటం గమనించి అధికారంలోకి రాగానే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో మంజూరు చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని,ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు



చెల్లింపులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.జిల్లాలో 2 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామని అన్నారు.ప్రజా ప్రభుత్వం నేడు మరో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధించేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు.మున్నేరు పాలేరు లింకు కెనాల్ ద్వారా లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జవహర్ లిఫ్ట్ క్రింద 33 వేల 25 ఎకరాలు,రాజీవ్ ఫీడర్ కెనాల్ ద్వారా 23 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కొదుమూరు వందనం లిఫ్ట్ ద్వారా 2,500 ఎకరాలు మంచుకొండ లిఫ్ట్ ద్వారా 2,412 ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించే పనులు చేపట్టామని అన్నారు.నేడు రైతులకు మేలు చేసేందుకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ రైతు భరోసా,రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంపై గత 2 సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం 74 వేల 163 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేయూత ఫించన్,వడ్డీ లేని రుణాలు రాజీవ్ ఆరోగ్యశ్రీ,గృహ జ్యోతి,సన్న బియ్యం వంటి వివిధ సంక్షేమ పథకాలకు 47 వేల 710 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ప్రపంచం తో పోటీ పడేలా మన విద్యార్థులు చదువుకోవాలని 100 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని,మధిరలో 25 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని రాబోయే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.మధిర అసెంబ్లీ 5 మండలాల పరిధిలో కట్టలేరు,మున్నేరు,వైరా నది జలాలు వృథాగా పోకుండా ఆనకట్టలు కట్టిస్తున్నామని అన్నారు.గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగవ్వాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ



ప్రాంతాల్లో మహిళలకు 5 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు.మహిళలు ఆత్మగౌరవంతో ఉండే విధంగా ఇందిరమ్మ చీరలను ప్రత్యేకంగా డిజైన్ చేయించి ఇంటింటికీ పంపిణీ చేశామని అన్నారు.96 లక్షల కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ప్రతి సభ్యుడికి ఉచితంగా నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఎటువంటి రాబందులు,గద్దలు ప్రజా సొమ్ము కాజేయకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...35 కోట్ల వ్యయంతో కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని,ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల 2,500 ఎకరాల ఆయకట్టుకు అదనంగా సాగు నీరు అందుతుందని అన్నారు.ఈ ప్రాజెక్టును అతి తక్కువ కరెంటు ఖర్చుతో గ్రావిటీ ద్వారా అధికంగా పొలాలకు సాగునీరు అందేలా డిజైన్ చేశామని ఈ ప్రాజెక్టు కొదుమూరు గ్రామ రైతులకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు.కొదుమూరు వందనం ఎత్తిపోతల పథకం రెండవ విడత పనులు త్వరగా పూర్తయ్యే విధంగా ఇరిగేషన్ అధికారులు మానిటరింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.రైతు సంక్షేమంలో భాగంగా పెద్ద ఎత్తున ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్,ఇరిగేషన్ ఈఎన్సి రమేష్,ఇరిగేషన్ ఎస్ఈ ఎం.వెంకటేశ్వర్లు, మత్కేపల్లి ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,సిపిఓ ఏ శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్ బాబు, జిల్లా మైనారిటీ అధికారి ముజాహిద్,వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూడూర్ లో కోడి పిల్లల పంపిణీ..

**మేడ్చల్,జనవరి19(సూర్యరేఖ)**మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్-కిష్టాపూర్ డివిజన్లో ఐసీఏఆర్,ఎన్ఎంఆర్ఐ వారి సౌజన్యంతో డిఎంహెచ్వో డాక్టర్ శంకర్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు కోడి పిల్లల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ..పేరట కోళ్ల కంపెనీ వల్ల గ్రామీణ పిల్లలకు,మహిళలకు మంచి ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అండ్ శాస్త్రవేత్త డాక్టర్ బసవ రెడ్డి, డాక్టర్ యాదేకర్ యోగేష్,సీనియర్ శాస్త్రవేత్త,గురుమూర్తి, డాక్టర్ బలరాం, డాక్టర్.



బి.కావ్య,అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బక్క నరేంద్ర,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఏర్పుల హరి, పశువుల వైద్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..



**రాజేంద్రనగర్,జనవరి19 (సూర్యరేఖ)** ఆరాంఘర్ చౌరస్తాలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో యాక్టివాపై వెళ్తున్న ఓవ్యక్తి దుర్మరణం చెందాడు. రాజేంద్రనగర్ పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హసన్ నగర్ భరత్ నగర్ కు చెందిన గంటానాయక్ (70) సోమవారం ఉదయం తన యాక్టివా ఏపీ11పి 6204పై ఆరాంఘర్ వైపు వెళ్తున్నాడు.అదే సమయంలో బహదూర్ పురా నుంచి ఆర్ఎంసి లోడుతో వస్తున్న అశోక్ లేలాండ్ వాహనం టీఎస్ 08యూకే4528ను నడుపుతున్న సుధీర్ కుమార్ మాతో వేగంగా తన వాహనాన్నీ నడిపి గంటా నాయక్ వాహనాన్ని ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో గంటా నాయక్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదంలో మరణించిన గంటా నాయక్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర అదనపు కార్యదర్శిగా దుబాసి భాస్కర్ ఎన్నిక



**నిజాంపేట,జనవరి1(సూర్యరేఖ)** తెలంగాణ పాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)హైదరాబాద్ నారాయణగూడ కేషవమెమోరియల్ పాఠశాలలొ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చెయడం జరిగింది.ఈ కమిటీలో తూప్రన్ మండలం ఇస్లాంపూర్ పాఠశాలలో పని చేస్తున్న దుభాషి భాస్కర్,ని రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంఘం నాపైన నమ్మకం ఉంచి ఈ భాధ్యత ఇచ్చినందుకు రాష్ట్ర కమిటీకి క్రుతగ్నతలు తెలియచేస్తూ..ఉపాధ్యాయుల సమస్యల కోసం అహర్నిషలు క్రుషి చెసి సంఘ అభివృద్దికి పాటుపడతానని అలాగె ఉపాద్యాయరంగ సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతామన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన నితిన్ నబీన్ కు వెంకటేష్ యాదవ్ శుభాకాంక్షలు..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి19 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని,ఆయనకు తెలంగాణ భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ నితిన్ నబీన్ ను ప్రతిపాదిస్తూ 37సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయని,నితీష్ కు పోటీగా ఎలాంటి నామినేషన్ దాఖలు కాకపోవడంతో ఎన్నికల అధికారి ఆయనను ఎన్నికైనట్లు ప్రకటించారన్నారు.దీంతో బీజేపీ కొత్త బాస్ గా ఎన్నికైన నితిన్ నబీన్ మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారని ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

## హైదరాబాద్ నూతన డిసిపి ట్రాఫిక్ 1గా బాధ్యతలు స్వీకరించిన అవినాష్ కుమార్ ఐపిఎస్..




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి19 (సూర్యరేఖ)** పునర్వ్యవస్థీకరించిన హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనంగా ఏర్పడిన డిసిపి ట్రాఫిక్1 (ఖైరతాబాద్ మరియు సికింద్రాబాద్ లా అండ్ ఆర్డర్ జోన్ల పరిధి) బాధ్యతలను శ్రీఅవినాష్ కుమార్ ఐపిఎస్ సోమవారం స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారు హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ శ్రీవీసీ సజ్జనర్ ఐపిఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసీ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అవినాష్ కుమార్ ని సీపీ సాదరంగా ఆహ్వానించారు. నగరంలోని ట్రాఫిక్ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాహనదారులకు మరియు ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా సమర్థంగా పనిచేయాలని సీపీ వారికి దిశానిర్దేశం చేశారు.

# మన సంస్కృతి,సంప్రదాయాలను పరిరక్షించాలి

**వంటశాల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు..**
**ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్**

**సదాశివనగర్,జనవరి19(సూర్యరేఖ)**ప్రజల జీవన విధానంలో ఆధ్యాత్మిక సంస్కృతిక సాంప్రదాయాలతో జీవించడం వలన మనసు ప్రశాంతతకు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తుందని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ అన్నారు.మాఘ అమావాస్య సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం సంతాయిపేట గ్రామంలోని భీమేశ్వర ఆలయంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున పటేల్,తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శివ ఆలయానికి చుట్టుపక్కల సుమారు 30 గ్రామాల ప్రజలు నది స్నానాల ఆచరించి దేవాలయంలో దర్శనాలు చేసుకుంటుంటారు. జాతర వాతావరణం నెలకొని ఉంటుంది.ప్రత్యేక పూజలు చేసిన తర్వాత భక్తులకు శాసనసభ్యులు మదన్మోహన్,డిసిసి అధ్యక్షులు మల్లికార్జున పటేల్, తో కలిసి అన్నదాన ప్రసాదం చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వంటశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడంతో తక్షణమే రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.అనంతరం జాతరలో పాల్గొన్న ప్రజలను ఆలయ కమిటీ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. అభ్యుదయంతోపాటు ఆధ్యాత్మిక సాంస్కృతిక సాంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజలు స్వేచ్ఛగా ఆనందోత్సవాలతో జీవించాలని ఆయన సూచించారు.నియోజకవర్గ ప్రజలు రైతులు సుఖశాంతులతో ఆనందంగా జీవించాలంటూ ఆ భగవంతుని వేడుకోవడం



జరిగిందన్నారు. మహాశివుడు ప్రకృతి ప్రజలకు సుఖసంతోషాలతో జీవించే విధంగా వాతావరణాన్ని కల్పించాలని, శివుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు ఆనందంగా జీవించే విధంగా ఆశీర్వదించాలని ఆ భగవంతుని కోరడం జరిగిందని అన్నారు.ప్రజలు ఆనందోత్సవాలతో అభ్యుదయ భావాలతో సంస్కృతి సాంప్రదాయాలకు జీవించాలని ఆయన కోరారు.

# 34వార్డుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**బీజేపీ ధర్నా**





**బెల్లంపల్లి,జనవరి19(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలోని 34వార్డులలో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి నాయకత్వం వహించగా, మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి,బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ ఎన్నికల కో-కన్వీనర్,జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్,మాజీ మున్సిపల్ చైర్మన్ అమరాజుల రాజేశ్వర్ పాల్గొన్నారు.ధర్నా అనంతరం బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసి పట్టణంలోని 34 వార్డులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బెల్లంపల్లి పట్టణంలోని 34వార్డులలో అనేక మౌలిక సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మంచినీటి సమస్య ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నదని తెలిపారు.గంగా వాటర్ సరఫరా కోసం సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు గంగా వాటర్ జాడే లేదని విమర్శించారు.అలాగే అడా ప్రాజెక్టు ద్వారా వచ్చే నీరు కూడా 15 నుంచి 20 రోజులకు ఒకసారి మాత్రమే సరఫరా అవుతోందని అన్నారు.అనేక వార్డులలో చెత్త బండ్లు సక్రమంగా రాకపోవడం వల్ల చెత్త పేరుకుపోయి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.18వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం కోసం తవ్విన రోడ్లు రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు పూర్తిచేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లు సరిగా లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా పట్టణ వీధుల్లో కుక్కలు పందులు,కోతుల బెడద అధికమై ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కావున మున్సిపాలిటీలో నెలకొన్న ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దూది ప్రకాష్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి కల్లపల్లి నవీన్,పట్టణ ఉపాధ్యక్షులు బాసబోయిన యుగేందర్ అలకాటి మహేష్,ఎర్రోజు శ్రీనివాస్,షేక్ గౌస్ బాబా,గర్రెపల్లి రాకేష్ బాబు,రామన్న సత్తన్న,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో స్వయం సహాయక సంఘాలకు రూ.1.26 కోట్ల వడ్డీ లేని రుణాలు

**బెల్లంపల్లి,జనవరి19(సూర్యరేఖ)** ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) మరియు బెల్లంపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని స్వయం సహాయక సంఘాలకు భారీ ఆర్థిక సహాయం అందించారు. 202324,202425 ఆర్థిక సంవత్సరాలకు గాను పట్టణంలోని మొత్తం 413 స్వయం సహాయక సంఘాలకు రూ.1,26,13,645 కోట్లు వడ్డీ లేని రుణాలను మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజు,పురపాలక సంఘ కమిషనర్ తన్నీరు రమేష్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా



ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు నిరంతరం మద్దతు అందిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది,



టీఎంసీ దుర్గయ్య,సీఓ కిషోర్,సమాఖ్య అధ్యక్షురాళ్లు ఆర్పీఎస్ సభ్యులు,సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు భారీ షాక్

**ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ వీడుతున్న నేతలు,కార్యకర్తలు**
**కాంగ్రెస్ లో భారీ ఎత్తున చేరికలు..**

**ఉప్పల్,జనవరి19(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది.రామంతాపూర్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లీందన్నారు. కాంగ్రెస్ పార్టీలో రామాంతపూర్ కు చెందిన తిరుమల నరసింగారావు,(రాజు),కొట్రా రవికుమార్‌లు చేరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రఫీక్,వల్లపు శ్రీకాంత్ యాదవ్ పెద్దిరాజు సందీప్,భాస్కర్,సాగ శ్రీధర్,బజాజ్ జగన్నాథ్ గౌడ్, ఆకిటి ఆగంరెడ్డి,జిల్లు బురాన్, బుల్లెట్



అశోక్, జంగయ్య,మదన్ గౌడ్,మరియు రామంతపూర్ నాయకులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీంకోర్టు నోటీసులు..

**ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం..**
**తదుపరి విచారణ ఫిబ్రవరి 6కు వాయిదా**



**న్యూఢిల్లీ,జనవరి19**తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార కు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు అంశంలో నోటీసులు జారీ చేసినట్లు సుప్రీంకోర్టు తెలిపింది.స్పీకర్ కోర్టు ధిక్కార ణకు పాల్పడ్డారని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సర్వోన్నత న్యాయ స్థానంలో పిటిషన్ వేశారు. కేటీఆర్ పిటిషన్ తో ఏలేటి పిటిషన్ ను సుప్రీంకోర్టు జతచేసింది.ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇవ్వడాన్ని బీజేపీ సవాల్ చేసింది.తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు సుప్రీం వాయిదా వేసింది. మరోసారి నోటీసులు జారీ చేయడంతో ఈ కేసు మరింత హాట్ టాపిక్‌గా మారింది.

## మేడ్చల్ లో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ..

**పాల్గొన్న ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**



**మేడ్చల్,జనవరి19(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా పథకం కింద మేడ్చల్ సర్కిల్ పరిధిలో మైనార్టీ వర్గాల మహిళలకు 200ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎంపీ ఈటల రాజేందర్,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు ఈ కుట్టు మిషన్లు అందజేస్తున్నామని తెలిపారు.ఈ పథకం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందడంతో పాటు స్వయం ఉపాధికి అవకాశాలు ఏర్పడతాయని, ముఖ్యంగా నిరుద్యోగ మహిళలు దీని ద్వారా ఎక్కువగా లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్,మాజీ అన్న పంపించిన జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్ర, జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి,అధికారులు, స్థానిక నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు మైలార్ దేవుపల్లి,శివరాంపల్లిలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్,జనవరి19 (సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి,శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ల పరిధిలలో మంగళవారం వివిధ మరమ్మత్రా నిమిత్తం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీనివాస్,నవీన్,లు తెలిపారు. సెక్షన్ పరిధిలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు దుర్గానగర్ లీడర్, అబ్దుల్లాకాలనీ ఫీడర్,మైలార్ దేవుపల్లి విలేజ్ ఫీడర్, బృందావన్ కాలనీ ఫీడర్,ఎండి పల్లి పారిశ్రామిక వాడ ఫీడర్,పల్లె చెరువు ఫీడర్,బండ్లగూడ,రెహమత్ కాలనీ,లలో ఘన ప్రాంతాలైన మొగల్ కాలనీ,ప్రగతి కాలనీ,ఎండి పల్లి గ్రామం,మొగల్ కాలేజ్,బృందావన్ కాలనీ దుర్గానగర్ వినాయకనగర్ క్రిస్టల్ టౌన్, రహమత్ కాలనీ జహంగీరాబాద్,వాది ఈఫర్హాన్, అబ్దుల్లాకల్లాని,పటేల్ నగర్,హరిజన్ బస్తి,దస్తగిరి నగర్,ఆశమాబాద్ యూసఫ్ గుల్షన్ కాలనీ,టవర్ గల్లి,కింగ్స్ ఎవెన్యూ,అలీ నగర్,తమిళ్ బస్తి, బండ్లగూడ,పల్లె చెరువు,గుమ్మడి కృష్ణరెడ్డినగర్, అయేషాకాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**శివరాంపల్లిలో..**


శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.ఎన్ పిఏ సబ్ స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్, శివరాంపల్లి ఫీడర్,హసన్ నగర్ ఫీడర్ పరిధిలలో గల ప్రాంతాలైన ప్రశాంత్ కాలనీ,ఎన్పీఏ కాలనీ,ఎన్టీఆర్ నగర్,ఇందిరానగర్ హసన్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# బెల్లంపల్లిలో ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు 73వ జన్మదిన వేడుకలు









**బెల్లంపల్లి,జనవరి19(సూర్యరేఖ)**బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు 73వ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,జిల్లా జనరల్ సెక్రటరీ గెల్లి జయరాం, బండి రాము,భూపెల్లి రాజేశ్వర్ తదితర పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున హాజరై మత్తమరి సూరిబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమాలలు,శాలువాలతో సత్కరించి సంబరాలు నిర్వహించారు.అనంతరం స్వీట్లు పంచిపెట్టి పార్టీ కార్యాలయంలో ఉత్సాహభరితంగా వేడుకలు జరుపుకున్నారు.

# శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన వర్సిటీ ప్రతిష్టను దెబ్బతీస్తే సహించేది లేదు

**నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య,కార్యదర్శి చెంచు రామయ్య**

**రాజేంద్రనగర్,జనవరి19(సూర్యరేఖ)**శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్, ప్రొఫెసర్ల నియామకాల కోసం ఇచ్చిన ఉద్యోగం నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వర్సిటీ నాన్ టీచింగ్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య,కార్యదర్శి చెంచు రామయ్య,తీవ్రంగా ఖండించారు.కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్టను భంగం కలిగించేందుకు ప్రయత్నించడం తీవ్రంగా మండిపడ్డారు.గత 12 సంవత్సరాలుగా ఒక్క నియామకం కూడా జరగని పరిస్థితుల్లో,డాక్టర్ దండ రాజిరెడ్డి ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వంతో మాట్లాడి 79 అసిస్టెంట్ ప్రొఫెసర్,17 ప్రొఫెసర్,44 అసోసియేట్ ప్రొఫెసర్ల నియామ కోసం అనుమతి తీసుకుని నోటిఫికేషన్ విడుదల చేశారని అన్నారు.అధ్యాపక పోస్టులను తీసుకువచ్చి విశ్వవిద్యాలయ అభివృద్ధికి బలమైన పునాది వేశారని స్పష్టం చేశారు.అలాంటిది నోటిఫికేషన్ జీర్ణించుకోలేక,స్వార్థ ప్రయోజనాలతో కొందరు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తూ యూనివర్సిటీ గౌరవాన్ని దెబ్బతీయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మకూడదని పేర్కొన్నారు. పీజీ,పీహెచ్‌డీ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో నోటిఫికేషన్ విడుదల చేయడాన్నే వక్రీకరించి అసత్య ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా వారు తీవ్రంగా మండిపడుతున్నారు. పరిశోధన ఆవిష్కరణలను ప్రోత్సహించాల్సిన సమయంలో యువ శాస్త్రవేత్తల భవిష్యత్తుతో చెలగాటం ఆడేలా కావాలనే తప్పుడు ప్రచారాలు చేయడం మన్నించరాని నేరమని స్పష్టం చేశారు.విద్యార్థుల అకాడమిక్ అభివృద్ధిని అడ్డుకునే ఈ రకమైన నీచ కుట్రలను తక్షణమే నిలిపివేయాలని కోరారు.లేనిపక్షంలో సంబంధితులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని నాన్‌టీచింగ్ అసోసియేషన్ సభ్యులు హెచ్చరించారు.బోర్డు సభ్యులు వైస్ ప్రెసిడెంట్ కే.రాజేశ్వరి,వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ.అపర్ణ,కోశాధికారి ఎస్.రాజు అసోసియేషన్ సభ్యులు తదితరులు ఈ సమావేశాలు పాల్గొన్నారు.


పోతురాజు యాదయ్య నాన్ టీచింగ్ అధ్యక్షులు


చెంచు రామయ్య నాన్ టీచింగ్ కార్యదర్శి

# ప్రభుత్వ పాఠశాలలో ప్రైమరీ స్కూల్ ప్రారంభోత్సవం






**ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్,జనవరి19(సూర్యరేఖ)**నారాయణఖేడ్ పరిధిలోని అల్లాపూర్ గ్రామపంచాయతీ మల్పరేగడి తండాలో ప్రభుత్వ పాఠశాలలో ప్రీప్రైమరీ స్కూల్ ఏర్పాటులో భాగంగా సోమవారం ప్రీ ప్రైమరీ స్కూల్ ను ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో ప్రీప్రైమరీ స్కూల్ ని ఏర్పాటు చేస్తుంది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి 210 పాఠశాలలు మొదట ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నారుల విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ (నర్సరీ,ఎల్కేజీ,యూకేజీ) తరగతులను ఏర్పాటు చేస్తోంది.ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పోషకాహారం ఆటలు పాటలతో చిన్నారులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ సౌకర్యం ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని ఈ కార్యక్రమం గ్రామీణ చిన్నారుల భవిష్యత్తును మెరుగుపరుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ప్రైమరీ ద్వారా స్థానిక చిన్నారులు ప్రైవేట్ స్కూళ్లకు ఆశ్రయం పోకుండా పుస్తనాన్ని విద్య పొందవచ్చని ఒక మంచి ఆలోచనతో ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రీ ప్రైమరీ స్కూలు ఏర్పాటుకు మా ప్రభుత్వం కృషి చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారులు తహేర్ అలీ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,పండరి రెడ్డి,మాజీ ఎంపీటీసీ, అల్లాపూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మీబాయి,ఉప సర్పంచ్ రామ్ శెట్టి, మరియు అల్లాపూర్ గ్రామ ప్రజలు పెద్దలు, యువకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి మంత్రి పదవి ఇవ్వాలి..

**తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్**




**చెన్నూర్,జనవరి19 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో యాదవ ముద్దుబిడ్డ చిన్న శ్రీశైలం యాదవ్ అన్న కుమారుడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్,మంత్రులు ఎమ్మెల్యేలు కలిసి నవీన్ యాదవ్ కి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా 20శాతం జనాభా ఉన్న గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇచ్చి తగిన న్యాయం చేయాలని అన్నారు.యాదవ సామాజిక వర్గంలో ఒక్క మంత్రి పదవి కూడా లేదు,ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి మంత్రి పదవి ఇవ్వాలని మా చెన్నూరు నియోజకవర్గం శాసనసభ్యులు,కార్మికశాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికల్లో ఇన్చార్జిగా తీసుకొని బారి మెజారిటీతో నవీన్ యాదవ్ గెలుపుకు కృషి చేసిన ఆయనకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మంత్రి పదవి కోసం తమ వంతు సహకారాన్ని అందించాలని డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల గౌరవ అధ్యక్షులు కొమ్ము లింగన్న యాదవ్, చెన్నూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మెండే మల్లేష్ యాదవ్,భీమారం మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్,మండల నాయకులు కోలాకిష్టయ్య యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి ధారవెణ తిరుపతి యాదవ్,ఉపాధ్యక్షులు కేశవేణి సత్యనారాయణ యాదవ్,యాదవ సంఘం యూత్ అధ్యక్షులు పుట్ట రాజేందర్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు తువ్వ తిరుపతి యాదవ్,యాదవ్,కొమ్ము కొమరన్న యాదవ్,చవ్వ శివయాదవ్,మారం మల్లేష్ యాదవ్ నాయకకులు పాల్గొన్నారు.

## సిఐటియు 17వ రాష్ట్ర మహాసభల్లో నూతన కార్యవర్గం ఎన్నిక..

**రాష్ట్ర కమిటీలో మందమర్రి నుండి పలువురికి చోటు**
**విజయవంతంగా ముగిసిన మహాసభలు..**
**మహాసభలను విజయవంతం చేసిన కార్మికులకు కృతజ్ఞతలు..**




**మందమర్రి,జనవరి19(సూర్యరేఖ)** పట్టణంలో రెండు రోజులుగా అట్టహాసంగా నిర్వహించిన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)17వ రాష్ట్ర మహాసభలు సోమవారం ముగిసాయి.యువ కార్మికులను రాష్ట్ర కమిటీలోకి వలన నూతన ఆలోచనలతో ముందుకు సాగటానికి అవకాశం ఉంటుందనే ఆలోచనతో యువ కార్మికులకు ప్రాధాన్యతనిస్తూ మహాసభల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులుగా మంద నరసింహ రావు, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల రాజారెడ్డి,గౌరవ అధ్యక్షులుగా భూపాల్,కోశాధికారిగా సాయిరెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా అల్లి రాజేందర్,ఆఫీస్ బేరర్లుగా సాంబారు వెంకటస్వామి,లింగాల సత్యనారాయణ,కమిటీ సభ్యులుగా బద్రి ఆదర్శ్, పసునూటి శ్రీకాంత్,నాగవెల్లి శ్రీధర్,ధన్నెట్టి సురేష్ లతో పాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుండి రాష్ట్ర కమిటీలో ఎన్నికయ్యారు. యూనియన్ లో యువ కార్మికుల చేరికలతో యూనియన్ మరింత పటిష్టం అవుతుండడంతో యువ కార్మికులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దేలా వారికి పెద్ద పీట వేసి రాష్ట్ర కమిటీలో అధిక ప్రాధాన్యం కల్పించారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి,అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ...సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు17వ రాష్ట్ర మహాసభలు మందమర్రిలో విజయవంతం చేయడానికి కృషిచేసిన కార్మికులకు,వివిధ ఏరియాలనుండి మహాసభకు హాజరైన యూనియన్ ప్రతినిధులకు మందమర్రి బ్రాంచ్ తరపున శుభాకాంక్షలు తెలియజేసారు

# భవానీకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు,కల్చరల్ పోటీలు







**ఉత్సాహంగా పాల్గొన్న స్థానికులు**

**రాజేంద్రనగర్,జనవరి19(సూర్యరేఖ)**మన సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భవానికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,కృష్ణ యాదవ్,లు అన్నారు.భవానీకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు,రిపబ్లిక్ డే పురస్కరించుకొని ఆదివారం భవానీకాలనీవాసుల కోసం స్పోర్ట్స్,కల్చరల్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భవాని కాలనీ వాసులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీనియర్ సిటిజన్స్ మెన్స్ ఉమెన్స్ పిల్లలకు క్రీడాపోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా చెస్ క్యారమ్స్ రన్నింగ్ రేస్ వాకింగ్ లెమన్ అండ్ స్పూన్,మ్యూజిక్ చైర్స్ డ్రాయింగ్,సింగింగ్ పోటీలు నిర్వహించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయుక్తమన్నారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి భవిష్యత్ తరాలకు సంక్రాంతి,రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ మహమ్మద్ ఇజాజ్ సతీష్ నరోత్తంరెడ్డి శ్రీనివాస్ యాదవ్ రూపేష్ లు




పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఎన్నికలు లేనప్పటికీ అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరు








**రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**మందమర్రి,జనవరి19(సూర్యరేఖ)** మందమర్రి మున్సిపాలిటీలో ఎన్నికలు లేనప్పటికీ పట్టణ ప్రజల సంక్షేమం,సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర కార్మిక,గనులశాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన ఇందిర మహిళ శక్తి క్యాంటీన్ ను ప్రారంభించి మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు.అనంతరం పట్టణంలోని నార్లాపూర్ శ్రీపతి నగర్ తదితర వార్డుల్లో రూ.18.5 కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కోర్టు కేసు కారణంగా ఎన్నికలకు నోచుకోని మందమర్రి మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణపై ఆదివారం మేడారంలో జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో చర్చించడం జరిగిందని, రాష్ట్రంలో కోర్టు కేసుల కారణంగా ఎన్నికలకు నోచుకోని మున్సిపాలిటీలలో మందమర్రి మణుగూరు ఉన్నాయని,త్వరలోనే న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని,తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం నియోజకవర్గం అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందని స్పష్టం చేశారు.నియోజకవర్గంలోని మందమర్రిలో రూ.18.5 కోట్లు,క్యాతనపల్లిలో రూ 15 క.ట్లు, చెన్నూరు మున్సిపాలిటీలలో 15 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగింద న్నారు.చెన్నూర్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీ లలో గతంలో తను నిర్వహించిన మార్నింగ్ వాక్ ఆధారంగా ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.అమృత్ పథకం ద్వారా పట్టణాల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 30 కోట్లు కేటాయించడం జరిగిందని,ఆరు నెలల్లో ఇంటింటికి తాగునీటి సరఫరా చేసి తాగునీటి ఇబ్బందులు తొలగిస్తానన్నారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు 9 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని,ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహించడం జరుగుతుందని, క్యాంటీన్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాములు తయారు చేయడం, ఇతర వ్యాపారాలను నిర్వహించే విధంగా తోడ్పాటు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య, డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 33ఫిర్యాదులు



**రంగారెడ్డి జిల్లా బ్యూరో,జనవరి19(సూర్యరేఖ)** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 33 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ14,ఇతర శాఖలు -19,మొత్తం(33) దరఖాస్తులు అందినట్లు వివరించారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవం వేడులకల ఏర్పాట్లపై మాట్లాడుతూ. వేడుకల్లో వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్స్,శకటాలు ఏర్పాటు చేయాలని,విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అధికారులందరు సమన్వయంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేలా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో జిల్లా డైరీ,క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్



**మంచిర్యాల,జనవరి19(సూర్యరేఖ)**టీఎన్జీవో జిల్లా డైరీ,క్యాలెండర్ ను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆవిష్కరించారు.సోమవారం జిల్లా కలెక్టర్ సముదాయ భవన్ లో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో టీఎన్జీవో సభ్యులతో కలసి టీఎన్జీవో జిల్లా డైరీ,క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...టీఎన్జీవో మంచిర్యాల జిల్లా క్యాలెండర్,డైరీ చాలా బ్రహ్మాండంగా తయారు చేశారని,ఇందులో పొందుపరిచిన ప్రతి అంశం ఉద్యోగులకు విధి నిర్వహణలో చాలా ఉపయోగకరంగా ఉంటుందని అదేవిధంగా మంచిర్యాల జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ ముందుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు కోశాధికారి సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రాంకుమార్ తిరుపతి అంజయ్య,కేజియా రాణి పద్మలత నరేందర్,శ్రీధర్ రాజు సంయుక్త కార్యదర్శిలు సునీత,ప్రభు,సురేందర్,రోశయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,కార్యదర్శి అజయ్,ప్రశాంత్,లక్షటిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్,చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్, కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం, జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ రాజేందర్,కుమార్, మోసిన్,ప్రణవా నందు సరిత తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్లో ఆర్టీసీ బస్సు సదుపాయాన్ని సద్వినియోగించుకోవాలి..

**ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక సర్వీసులు**



**రాజేంద్రనగర్,జనవరి19(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఆర్టీసీ బస్సులను నడుపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు.హైదర్ గూడ,జనప్రియ ఎర్రబోడ నలందానగర్,సిరిమల్లె కాలనీ,న్యూ ఫ్రెండ్స్ కాలనీ తదితర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ రాజేంద్రనగర్ డిపో నుంచి బస్సు సర్వీసులను నూతనంగా ప్రారంభించారు.అరాంఘర్ నుంచి గచ్చిబౌలీ వరకు 316 బస్సు సర్వీసు హైదర్ గూడ,జనప్రియ,ఎర్రబోడ,బాపూఘాట్ బ్రిడ్జి,సన్ సిటీ,కాళీ మందిర్,అప్పా జంక్షన్,నార్సింగి జంక్షన్,గచ్చిబౌలీ వరకు రోజుకు ఎనిమిది ట్రిప్పులు నడుస్తాయన్నారు.అదే విధంగా గచ్చిబౌలీ నుంచి అరాంఘర్ వయా జనప్రియ ఎనిమిది ట్రిప్పులు నడుస్తాయన్నారు. జనప్రియ నుంచి గచ్చిబౌలీ వైపు బస్సుల వేళలు 7,8,9.20,10.20, 16.05, 17.05, 18.35, 19.35 ఉండనున్నట్లు వివరించారు. జనప్రియ నుంచి అరాంఘర్ వైపు బస్సులు బయలుదేరు వేళలు 8.40, 9.40, 11, 12, 17.55, 18.55, 20.25, 21.25 సమయంలో ఉండనున్నట్లు వెల్లడించారు.నలందానగర్ నుంచి సికింద్రాబాద్ కు 5కే/92ఎన్ బస్సు సర్వీసు వయా ఎర్రబోడ,జనప్రియ హైదర్‌గూడ మెహదీపట్నం లక్డీకాపూల్,ట్యాంక్ బండ్ ద్వారా రోజుకు ఆరు ట్రిప్పులు నడుస్తాయన్నారు.సమయం 6.30, 8.50,11, 13.35, 15.50, 18.15 సమయంలో ఉండనున్నట్లు వివరించారు.నలందానగర్ నుంచి కోఠికి 94 ఎన్ బస్సు ఉండనుందని వయా ఎర్రబోడ,జనప్రియ,హైదర్ గూడ,కిషన్ బాగ్,పునాపూల్,అఫ్జల్ గంజ్,కోఠి వరకు రోజుకు ఆరు ట్రిప్పులు నడవనున్నట్లు వివరించారు.బస్సు వేళలు 7.30,9.10,14.55,16.30, 18.10,18.15 సమయంలో అందుబాటులో ఉంటాయన్నారు.ఈ సౌకర్యాన్ని అందరూ వినియోగించుకోవాలని అన్నారు.

## భారత కంపెనీలకు పోటీతత్వమే కీలకం

అయిదు రోజుల పాటు దావోస్ జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సమావేశాలకు భారత్ నుంచి వ్యాపార ప్రముఖులు హాజరు కానున్నారు. కంపెనీలకు ఖర్చు, స్థాయి, సామర్థ్యాల్లో పోటీతత్వాన్ని తీసుకురావడమే కీలకంగా మారిందని కన్సల్టెన్సీ సంస్థ బీసీజీ ఇండియా అధిపతి రాహుల్ జైన్ తెలిపారు. 2030 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచే అవకాశం ఉందన్నారు. డబ్ల్యూఈఎఫ్ సమావేశాల్లో భారత్‌కు సంబంధించి ఇది కీలకమైన చర్చనీయాంశం కానుంది. ‘2028 నాటికే ఈ మైలురాయిని చేరుకోవడానికి వృద్ధిని మరింత వేగవంతం చేయొచ్చా అనేది ముఖ్యమైన ప్రశ్న. ఇందుకోసం ప్రస్తుతం జీడీపీలో 15-17 శాతంగా ఉన్న తయారీ రంగాన్ని, 20% లేదా అంతకంటే ఎక్కువకు తీసుకువెళ్లాల్సి ఉంటుంది. ఇదే జరిగితే ఈ లక్ష్యాన్ని సాధించడం ఎప్పుడూ అనే ప్రస్తావన ఉండదు’ అని జైన్ పేర్కొన్నారు. శుద్ధ ఇంధనం, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు వంటి వర్ధమాన రంగాల్లో పెట్టుబడులతో భారత్‌లో కొత్త వృద్ధి అవకాశాలు సృష్టించొచ్చని జైన్ వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్, వాహన విడిభాగాలు, పునరుత్పాదక ఇంధన, హార్డ్‌వేర్, డేటా కేంద్రాలు, సెమీకండక్టర్ వ్యవస్థలను విస్తరించడం ద్వారా అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో భారత్ మరింత చొచ్చుకువెళ్లొచ్చని అంచనా వేశారు.



# శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి టీం నుంచి మరో క్రేజీ న్యూస్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటించిన లేటెస్ట్ ప్రాజెక్ట్ నారీ నారీ నడుమ మురారి  సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్, ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. పండుగ మొదలయింది అంటూ మేకర్స్ మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. అద్భుతమైన ఓపెనింగ్ వీక్ తర్వాత ప్రేక్షకులను వస్తున్న డిమాండ్ నేపథ్యంలో మరిన్ని థియేటర్లతో మీ ముందుకు వస్తోంది అంటూ కొత్త లుక్ విడుదల చేశారు. ఇంకేంటి మరి సంక్రాంతి విన్నర్‌గా నిలిచిన ఈ చిత్రంపై మీరూ ఓ లుక్కేయండి. ఈ సంక్రాంతికి అసలైన పండుగ ఆఫర్.. ఎంఆర్‌పీ ధరలకే టికెట్లు.. అదనపు ఛార్జీలు ఏం లేవు.. అంటూ శర్వానంద్ టీం ప్రమోషనల్ స్ట్రాటజీ పర్‌ఫెక్ట్‌గా వర్కవుట్ అయినట్టు ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఆటోడ్రైవరైన కమెడియన్ సత్య ఓ మహిళను ఆస్పత్రికి తీసుకొచ్చిజాగ్రత్త దింపేసి వెళ్లే క్రమంలో.. ఆ మహిళ డబ్బులు తీసుకో బాబు అని అంటే.. అయ్యో వద్దమ్మా గర్భిణీ స్త్రీల దగ్గర డబ్బులు తీసుకోనమ్మా సత్య అంటాడు. నేను ప్రెగ్నెంట్ కాదు అని ఆ మహిళ అనే ఫన్నీ సన్నివేశంతో షురూ అయింది ట్రైలర్. ఆ తర్వాత బీటెక్ చదివి ఆర్కిటెక్ట్‌గా పనిచేసే క్రమంలో శర్వానంద్‌కు సంయుక్తా మీనన్, సాక్షి వైద్య కలుస్తారు. ఇద్దరి మధ్య ఎలా నలిగిపోతాడనే నేపథ్యంలో ఎంటర్‌టైనింగ్‌గా సాగే ఈ సినిమాను మూవీ లవర్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ మూవీకి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించిన ఈ ప్రాజెక్ట్‌ను ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర తెరకెక్కించారు.



# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న మెగాస్టార్ సినిమా..

## తొలి వారం రూ.292 కోట్ల వసూళ్లతో సంచలనం

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ 'మన శంకర వరప్రసాద్ గారు' (మీ+) బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగిస్తోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ప్రధానంగా ఆకట్టుకునేలా రూపొందిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచే హౌస్‌ఫుల్ షోలను నమోదు చేస్తూ, అద్భుతమైన వసూళ్లతో ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా మొదటి వారం పూర్తయ్యే సరికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.292 కోట్ల గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ఇదే జోరు కొనసాగితే, అతి త్వరలోనే రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఈ చిత్రం అడుగుపెట్టడం ఖాయమని అంటున్నారు. ఈ స్థాయి వసూళ్లతో 2026 సంవత్సరానికి టాలీవుడ్‌కు అదిరిపోయే ఆరంభం లభించినట్టైంది. సంక్రాంతి బరిలో విడుదలైన ఇతర చిత్రాలతో పోలిస్తే, 'మన శంకర వరప్రసాద్ గారు' స్పష్టమైన ఆధిక్యంతో ముందంజలో నిలిచింది. బలమైన కథనం, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టైమింగ్, చిరంజీవి వింటేజ్ స్టైల్ నటన సినిమాకు ప్రధాన బలంగా మారాయి. పైగా రాబోయే వారం రోజుల పాటు పెద్దగా పోటీ లేకపోవడంతో, వసూళ్లు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో చిరంజీవి పాత్ర ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోగా, నయనతార కథానాయికగా తనదైన ఆకర్షణతో కీలక పాత్ర పోషించింది. కుటుంబ ప్రేక్షకులు థియేటర్లకు పెద్ద ఎత్తున రావడంతో పాటు, అన్ని వయసుల ప్రేక్షకులకు నచ్చే అంశాలు సినిమాలో పుష్కలంగా ఉన్నాయి. కామెడీ, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్‌ను సమతూకంగా మేళవించిన విధానం సినిమాకు ప్లస్ అయింది. సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా, వాణిజ్యపరంగా నిర్మాతలకు భారీ లాభాలను అందిస్తోంది. కలెక్షన్ల జోరు కొనసాగుతుండటంతో, మేకర్స్ ఇంకా బలమైన ప్రమోషన్లను ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాబోయే రోజుల్లో సినిమా మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, మెగాస్టార్ చిరంజీవి ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్‌గా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలిచింది. బాక్సాఫీస్ వద్ద కొనసాగుతున్న ఈ ప్రభంజనం, ఈ ఏడాది టాలీవుడ్‌కు గోల్డెన్ స్టార్ట్‌గా మారిందని చెప్పొచ్చు.

## రికార్డు స్థాయిలో థియేటర్ విడుదలకు 'త్రిముఖ' రెడీ

ఈనెల 30వ తేదీన థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్న తెలుగు సినిమా 'త్రిముఖ'. ఇది ఇప్పుడు విడుదలకు ముందే తెలుగు చిత్ర పరిశ్రమలో ఓ మైలురాయిని నమోదు చేయబోతోంది. ఈ చిత్రాన్ని కొత్త హీరోతో తీశారు. అయినా సరే అత్యధికంగా 500 థియేటర్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే మంచి బజ్ సొంతం చేసుకున్న 'త్రిముఖ'... ప్రేక్షకుల అంచనాలను మించేలా బాక్సాఫీస్ వద్ద ప్రభావవంతమైన విజయాన్ని నమోదు చేస్తూ.. ఒక కొత్త హీరోకు ఘనమైన ఆరంభాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది. ఇందులో సన్నీ లియోన్, అషూ రెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషించారు.






# పూజాని ఇబ్బంది పెట్టిన పాన్ ఇండియా హీరో ఎవరు?

హీరోయిన్ పూజా హెగ్డేకి అవకాశాలు దాదాపు తగ్గిపోయాయి. ఈమె నటించిన 'జన నాయగణ్' లెక్క ప్రకారం ఈ పాటికే సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి వచ్చేయాలి. కానీ సెన్సార్ సమస్యల వల్ల అది ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితి. ఇలాంటి టైంలో పూజా హెగ్డే సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయిపోయింది. దానికి కారణం ఆమె చేసిన సంచలన వ్యాఖ్యలు. పాన్ ఇండియా హీరో తనతో అసభ్యంగా ప్రవర్తిస్తే, అతడిని లాగిపెట్టి కొట్టానని చెప్పింది. ఇంతకీ ఏంటి విషయం? తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన పూజా హెగ్డే.. ఓ స్టార్ హీరోతో తనకెదురైన ఓ చేదు అనుభవాన్ని బయటపెట్టింది. 'నా కెరీర్ మొదట్లో ఓ భారీ పాన్ ఇండియా సినిమాలో ఛాన్స్ వచ్చింది. చాలా సంతోషంగా అనిపించింది. కానీ షూటింగ్ టైంలో ఓ రోజు.. ఆ హీరో, అనుమతి లేకుండా నా క్యారవాన్‌లోకి వచ్చేశాడు. అసభ్యంగానూ ప్రవర్తించాడు. చాలా ఇబ్బందిగా అనిపించింది. ఏం చేయాలో అర్థం కాలేదు. దీంతో ఆ హీరోని లాగిపెట్టి కొట్టాను. వెంటనే సదరు హీరో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. తర్వాత ఆ హీరోతో నటించడానికి నేను ఇష్టపడలేదు. దీంతో నా సీన్స్ అన్నీ డూపుని పెట్టి తీశారు' అని పూజ చెప్పుకొచ్చింది. మరి పూజా హెగ్డేని ఇబ్బంది పెట్టిన ఆ పాన్ ఇండియా హీరో ఎవరా అనేది ఇక్కడ క్వశ్చన్ మార్క్. కెరీర్ ప్రారంభంలో అంటే హృతిక్ రోషన్ 'మొహంజదారో'లో ఈమె నటించింది. దక్షిణాదిలోనూ ఈ మూవీ రిలీజైంది. నాలుగేళ్ల క్రితం ప్రభాస్ 'రాధేశ్యామ్'లో నటించింది. పూజా చేసిన పాన్ ఇండియా మూవీస్ అంటే ఇవే. మరి వీరిద్దరిలో ఎవరైనా పూజతో అసభ్యంగా ప్రవర్తించారా? లేదంటే ఈమె ఏమైనా కట్టుకథ చెబుతోందా అనేది ఇక్కడ అర్థం కావట్లేదు. ఇకపోతే పూజా చేతిలో ప్రస్తుతం కాంచన 4, దుల్కర్ సల్మాన్ తెలుగు సినిమా, ఓ హిందీ మూవీ ఉన్నాయి.



## టీవీ ప్రీమియర్‌కు సిద్ధమైన బ్లాక్‌బస్టర్ 'మిరాయ్'డ ఈ నెలలోనే స్టార్ మా లో సందడి

యంగ్ హీరో తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటించిన భారీ విజువల్ ఫాంటసీ యాక్షన్ మూవీ 'మిరాయ్' విడుదలైనప్పటి నుంచి సంచలన విజయాన్ని నమోదు చేసింది. థియేటర్లలో భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించి, తేజ సజ్జా కెరీర్‌లోనే మరో మైలురాయిగా నిలిచింది. థియేట్రికల్ రన్ తర్వాత ఓటీటీలో కూడా మంచి రెస్పాన్స్ దక్కించుకున్న ఈ చిత్రం, ఇప్పుడు టెలివిజన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. తాజాగా 'మిరాయ్' టెలివిజన్ ప్రీమియర్ డేట్ ఫిక్స్ కావడంతో ఈ సినిమా మళ్లీ వార్తల్లో నిలిచింది. ఈ చిత్రం జనవరి 25, 2026న సాయంత్రం 5:30 గంటలకు స్టార్ మా ఛానెల్‌లో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం కానుంది. ఇప్పటివరకు థియేటర్, ఓటీటీలో మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, బుల్లితెరపై ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో అన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఈ సినిమా, కథనం నుంచి టెక్నికల్ విలువల వరకు అన్ని విభాగాల్లోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా సూపర్ యోధుడి పాత్రలో తేజ సజ్జా పర్ఫార్మెన్స్, అతడి బాడీ లాంగ్వేజ్, యాక్షన్ సీక్వెన్సులు సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. అంతేకాదు, భారీ విజువల్ గ్రాండియర్, వీఎఫ్ఎక్స్ పనితనం కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. ఈ చిత్రంలో మంచు మనోజ్ కీలక పాత్రలో నటించి విలన్‌గా సాలిడ్ ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. ఆయన పాత్రకు థియేటర్లలోనే కాకుండా ఓటీటీలో కూడా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. హీరోయిన్‌గా రితికా నాయక్ నటన ఆకట్టుకోగా, కథకు తగిన భావోద్వేగాలను అందించింది. సంగీత దర్శకుడు గౌర హరి అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి.మొత్తంగా చూస్తే, భారీ యాక్షన్, ఫాంటసీ ఎలిమెంట్స్‌తో రూపొందిన 'మిరాయ్' ఇప్పుడు బుల్లితెరపై మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్ మిస్ అయిన వారు, అలాగే కుటుంబంతో కలిసి మళ్లీ చూడాలనుకునే ప్రేక్షకులకు ఇది మంచి అవకాశం అనే చెప్పాలి.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,